www.suryaa.com
నేటి దినపత్రిక సూర్య
శనివారం
30 మార్చి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా



## మచిలీపట్నం చేరుకున్న నారా భువనేశ్వరి

2

# 4 ఏళ్లలో.. ఫిర్యాదులు

# 8,03,612



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'వైసీపీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు. అద్భుతమైన పాలన అందించాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. 7

- మంత్రులు, వారి పేషీలపై 2 లక్షలకుపైగా ఫిర్యాదులు
- అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4.39 లక్షల ఫిర్యాదులు
- విలేకర్ల సమావేశంలో మాట్లాడిన జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

నిష్పక్షపాత వాతావరణంతో

# ఎన్నికల కోడ్

**ఉల్లంఘనలకు కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 29, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా అమలుచేయడం జరుగుతోందని.. ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. కలెక్టర్ డిల్లీరావు శుక్రవారం పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎంసీసీ, ఎన్నికల వ్యయం, ఎంసీఎంసీ తదితర విభాగాల నోడల్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు సరళితో పాటు ఫిర్యాదుల పరిష్కారం, రిపోర్టింగ్ మేనేజ్మెంట్, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్) తదితరాల్లో ప్రగతిని విశ్లేషించడంతో పాటు ఇకపైనా కోడ్ పటిష్ట అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన లోహాలు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఎంసీసీ బృందాలు మరింత క్రియాశీలంగా పనిచేసేలా చూడాలని.. క్షేత్రస్థాయి బృందాలతో పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో,

మిగతా 2లో

గుంటూరు పశ్చిమలోనూ

# గెలిచి చూపిస్తాం



- బార్ అసోసియేషన్ ఎన్నికలే అందుకు నాంది
- అన్ని పక్షాలు ఏకమైనా మేమే గెలిచాం
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది
- ప్రజా బలం ముందు పొత్తు బలం నిలబడలేదు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- న్యాయవాదులకు అభినందనలు తెలిపిన మంత్రి

వివరాలు 2లో



# నిర్లక్ష్యం చేయొద్దు

- ప్రభుత్వం వచ్చిన 1-2 ఏళ్లలో అభివృద్ధికి శ్రీకారం
- చంద్రబాబును సీఎంగా చేద్దాం
- తారకరామ నగర్ వాసుల సమావేశంలో డా. పెమ్మసాని

వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)





## మచిలీపట్నం చేరుకున్న నారా భువనేశ్వరి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నిజం గెలవాలి యాత్రలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం మచిలీపట్నం చేరుకున్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ తదితరులు ఘన స్వాగతం పలికారు పలువురు మహిళలు హారతులు ఇచ్చారు. మొదటి గా గుడ్ ఫ్రైడే సందర్భంగా నోబుల్ చర్చిలో ప్రార్థనలో పాల్గొని తదుపరి చంద్రబాబు అక్రమ అరెస్టు తట్టుకోలేక మరణించిన కుటుంబాలను పరామర్శించారు.

**నిష్పక్షపాత వాతావరణంతో ఎన్నికల కోడ్**

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఐటీ, ఫారెస్ట్, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో శుక్రవారం సాయంత్రం వరకు రూ. 1.53 కోట్ల నగదుతో పాటు మొత్తం రూ. 4.83 కోట్ల విలువైన సీజర్లు జరిగినట్లు వివరించారు. నిఘాను కేవలం చెక్‌పోస్టులకే పరిమితం చేయకుండా ఇతర, కొత్త మార్గాలకూ నిఘాను విస్తరించాలని సూచించారు. కలెక్టరేట్ కంట్రోల్ రూం, వాట్సాప్ నంబర్, ఓటర్ హెల్ప్‌లైన్ (1950), సీ విజిల్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ), మీడియా తదితర మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదులను క్షుణ్నంగా పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, కె.మాధవి, ఎ.రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమలోనూ గెలిచి చూపిస్తాం

- బార్ అసోసియేషన్ ఎన్నికలే అందుకు నాంది
- అన్ని పక్షాలు ఏకమైనా మేమే గెలిచాం
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది
- ప్రజా బలం ముందు పొత్తు బలం నిలబడలేదు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- న్యాయవాదులకు అభినందనలు తెలిపిన మంత్రి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల్లోనూ గెలిచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సత్తా ఏంటో చూపిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసు వెంకటరెడ్డి ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం ఆయనతోపాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు మంత్రి రజినిని కలిశారు. ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ విభాగం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి విజయం సాధించిందని ప్రశంసించారు. కొత్త ప్యానెల్ గొప్పగా పనిచేసి అందరి మనసులు గెలుచుకోవాలని ఆకాంక్షించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితోపాటు కాంగ్రెస్ పార్టీ కూడా జత కలిసి బార్ ఎన్నికల్లో పోరాడారని పేర్కొన్నారు. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఒంటరిగా బరిలో నిలిచిందని చెప్పారు. అయినా సరే న్యాయవాదులందరి మనసు గెలుచుకుని ఘన విజయం సాధించామని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని కూడా కైవసం చేసుకోబోతున్నామని, అందుకు బార్ అసోసియేషన్ ఎన్నికలే నాందిగా నిలిచాయని వెల్లడించారు. ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రజా బలం ముందు పొత్తు బలం నిలబడదని చెప్పారు. టీడీపీ పొత్తు బలాన్ని నమ్ముకుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాబలాన్ని నమ్ముకుందని తెలిపారు.

**న్యాయవాదులకు న్యాయం చేసింది జగనన్నే**

దేశ చరిత్రలోనే న్యాయవాదులకు నిజమైన న్యాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని మంత్రి రజిని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనం కింద నెలకు రూ.5 వేలు ఇస్తున్నారని చెప్పారు. న్యాయవాదుల సంక్షేమ నిధి కోసం రూ.100 కోట్లు కేటాయించారని తెలిపారు. కరోనా కాలంలో ఒక్కొక్క న్యాయవాదికి రూ.20 వేల చొప్పున బార్ కౌన్సిల్ ద్వారా అందజేశారని గుర్తుచేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ఇంతగా గతంలో ఏ ముఖ్యమంత్రీ ఆలోచించలేదని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న సంక్షేమాన్ని గుర్తించే హోరాహోరీగా జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాసు వెంకటరెడ్డిని న్యాయవాదులు గెలిపించుకున్నారని వెల్లడించారు. ప్రజలు చేసిన మంచిని ఎప్పటికీ మరిచిపోరని ఈ ఎన్నికలు రుజువు చేశాయని పేర్కొన్నారు. రేపటి అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రజలు మంచికే పట్టం కడతారని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన మంచే బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలిచేలా చేసిందని తెలిపారు. మంత్రి విడదల రజిని చాకచక్యంగా వ్యవహరించి విజయంలో తనవంతు పాత్ర పోషించారని వెల్లడించారు. మంత్రిని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు సి.డి.భగవాన్‌తో పాటు న్యాయవాదులు సోమసాని ఝాన్సీలక్ష్మి, అజాఉద్దీన్, కేఎస్‌టీ సింగ్, మొండితోక శ్రీనివాసరావు, సుబ్బారావు, వేణు తదితరులు ఉన్నారు.

# మరిన్ని ఫ్లాగ్‌షిప్ పరికరాల్లో గెలాక్సీ ఏఐ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, మొబైల్ ఏఐ అనుభవాలను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావటానికి, మరిన్ని గెలాక్సీ ఉపకరణాలపై గెలాక్సీ ఏఐ ఫీచర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. గెలాక్సీ ఎస్ 23 సిరీస్, ఎస్ 23 ఎఫ్ఈ, జెడ్ ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్ 5, టాబ్ ఎస్ 9 సిరీస్‌లలో ఇది అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ ఏఐ ఫీచర్లు అందుబాటులోకి రావడంతో, గెలాక్సీ ఎస్ 23 సిరీస్, ఎస్ 23 ఎఫ్ఈ, జెడ్ ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్ 5, టాబ్ ఎస్ 9 సిరీస్ వినియోగదారులు ఇప్పుడు సర్కిల్ టు సెర్చ్, లైవ్ ట్రాన్స్‌లేట్, నోట్ అసిస్ట్ వంటి అనేక ఫీచర్ల ప్రయోజనాన్ని పొందగలుగుతారు.






**పవిత్రమైన గుడ్ ఫ్రైడే విశ్వవ్యాప్తమైన సందర్భం**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సర్వ మానవాళి పాప ప్రక్షాళన కోసం రెండువేల సంవత్సరాల క్రితం దైవ కుమారుడు ఏసుక్రీస్తు సిలువలో చేసిన బలియాగం కారణంగా అందరికీ శాప విమోచన కలిగిందని అంతటి పవిత్రమైన గుడ్ ఫ్రైడే విశ్వవ్యాప్తమైన సందర్భమని యావత్ క్రైస్తవ సోదరులకు శుభ శుక్రవారం శుభాకాంక్షలు మచిలీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం శాసనసభ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తెలియజేశారు. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయన మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని రూరల్, అర్బన్ ప్రాంతాల్లోని పలు చర్చిలలో ప్రార్థనలకు హాజరయ్యారు. అలాగే మచిలీపట్నంలోని వివిధ క్రైస్తవ సంఘాలు నిర్వహించిన గుడ్ ఫ్రైడే శాంతి ర్యాలీలలో పాల్గొన్నారు. కుడి చేత్తో సిలువను గుండెలకు హత్తుకొని మరొక చేత్తో పవిత్ర బైబిల్ చేతబూని నడిరోడ్డుపై మోకాళ్లపై నిలబడి పలుచోట్ల జరిగే ప్రార్థనలలో భక్తిశ్రద్ధలతో పేర్ని కిట్టు పాల్గొనడం క్రైస్తవ సోదరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కోనేరుసెంటర్లో జరిగిన శాంతి యాత్ర కార్యక్రమంలో పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, ఇవన్నీ కూడా మానవాళి రక్షణ కోసం ఆ మహోన్నతుడు తన జీవన విధానం ద్వారా అనుగ్రహించిన ముక్తి మార్గమని తెలియజేశారు, ఏసుక్రీస్తు చిందించిన పవిత్ర రక్తం ద్వారా గమ్యమే లేని ఎన్నో అంధకార జీవితాలలో వెలుగు కిరణాలు నేటికీ ప్రసరింపు చేస్తున్నాన్నారు. తనను హింసిస్తున్న వారిని చూసి ఏసుక్రీస్తు తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు" అంటూ మన్నిస్తూ చేసిన ప్రార్థన, మనల్ని ద్వేషించే వారి కోసం సైతం ప్రార్థించాలి అని చేసిన బోధన కన్నీళ్లు పెట్టిస్తాయన్నారు. మచిలీపట్నంలోని వివిధ సంఘాలకు చెందిన క్రైస్తవులందరూ పురవీధులలో గుడ్ ఫ్రైడే సంబంధిత క్రైస్తవ గీతాలాపనలతో, ప్రత్యేక ప్రార్థనలతో శాంతియాత్రను పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'ఓటర్లు తమ ఓటు హక్కును కచ్చితంగా ఉపయోగించుకోవాలి. నా ఒక్క ఓటు వేయకపోతే ఏమౌతుందిలే అని అనుకోవద్దు. అపార్ట్మెంట్ వాసులు కచ్చితంగా పోలింగ్ రోజు ఓటింగ్ కు సమయం కేటాయించండి.' అని గుంటూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. గుంటూరులోని స్థానిక 41వ డివిజన్లో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమావేశానికి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లా జయదేవ్ హయాంలో గుంటూరుకు రూ. 900 కోట్ల నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. అందులో రూ. 500 కోట్ల పనులు జరిగాయని, మిగిలిన పనులు కూడా పూర్తి అయింటే గుంటూరు రూపురేఖలు మారిపోయి ఉండేవని పెమ్మసాని వివరించారు. ఓట్లలో పోలింగ్ బూత్ లు మారాయనో, ఓటు ఎక్కడ ఉన్నదీ తెలియడం లేదనో ఓటింగ్ కు దూరంగా ఉండటం సరికాదని స్థానికులకు సూచించారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ అపార్ట్మెంట్ వాసులతో పాటు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానిక ఓటర్ల వివరాలు కూడా తమకు ఇవ్వాలని, ఫలితంగా ఓటింగ్ శాతం పెంచే ప్రయత్నాలు చేస్తామని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మాకినేని పెద రత్తయ్య, ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ వందనా దేవి, 46వ డివిజన్ కార్పొరేటర్ నూకవరపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబును సీఎం చేసేదాకా విశ్రమించకూడదు**

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో డా. పెమ్మసాని తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం టిడిపి పుట్టిందని, గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగాయి. తొలుత కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరణకు నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్, తెనాలి శ్రావణ్ కుమార్ ఆవిష్కరించిన అనంతరం, నాయకులు అందరుకలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ తెలుగువాడి పౌరుషాన్ని ఢిల్లీలో ఎలుగెత్తి చాటిన ఘనత ఎన్టీఆర్ ది అని, తెలుగువారి ప్రతిభను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది అని తెలిపారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నశీర్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో ఎవరికీ అందని సంక్షేమ ఫలాలను ప్రజలకు టిడిపి వచ్చాకే అందజేసిందని అన్నారు. ఈ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని ఆయన చెప్పారు. అలాగే తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రైతు రుణమాఫీని మొట్టమొదటిసారిగా ఎన్టీఆర్ ప్రారంభించారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పోరాడిన పార్టీ టిడిపి నేనని ఆయన అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి పాల్గొన్నారు.



# పేద ప్రజల అభ్యున్నతికి టీడీపీ కృషి

### గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం



**గన్నవరం, మార్చి 29, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేస్తుందని గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గన్నవరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వాడి గుడిసె, కార్మికుడి చక్రం, రైతన్న, నాగలి జెండాగా వారి సమస్యల పరిష్కారమే ఎజెండాగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే తిరుగులేని ఆధిక్యం సాధించి రాష్ట్రంలో అధికారం పగ్గాలు చేపట్టి, కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించి, దేశ రాజకీయాల్లోనే తెలుగుదేశం పార్టీ పెను సంచలనం సృష్టించిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తెలుగు ప్రజల ఆరాధ్యదైవం అన్న ఎన్టీ.రామారావు ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం తోపాటు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసి పేదలకు అండగా నిలిచారని వివరించారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి వారిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని కొనియాడారు. ఎన్టీ.రామారావు అడుగుజాడల్లోనే చంద్రబాబు నాయుడు పయనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్ర పథాన నిలిపారని తెలిపారు. అభివృద్ధిలో ముందుకు సాగుతున్న ఈ రాష్ట్రంలో గడచిన ఐదేళ్ల కాలంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం సంక్షేమం పేరుతో ప్రజలను దోచుకుంటుందని అర్హులకు సంక్షేమ పథకాలు అందటం లేదని ఆరోపిం చారు. ప్రశ్నించే గొంతులపై అనునిత్యం దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ప్రభుత్వం పై మండిపడ్డారు. సగటున రాష్ట్రంలోని ఒక్కో వ్యక్తి పై లక్ష రూపాయలకు పైగా అప్పు ఉందని తెలిపారు. పూర్తిగా అప్పుల్లో మునిగిపోయి, అభివృద్ధి ఆగిపోయిన రాష్ట్రాన్ని గట్టెక్కించే సత్తా అనుభవజ్ఞుడైన చంద్రబాబుకు నాయుడు కే ఉందని ఈ విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించి రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులకు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్నా, ముల్పూరు సాయికల్యాణి, ఆళ్ల గోపాలకృష్ణ, జస్థి వెంకటేశ్వరావు, పుట్ట సురేష్, అరుమాళ్ళ కృష్ణ రెడ్డి, గొడ్డలి చిన్న రామారావు, గుజ్జర్లపూడి బాబురావు, గుడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ, పొట్లూరి బసవరావు, కంబపాటి కోటేశ్వరావు, మండవ రమ్యకృష్ణ, బస్సే సరితదేవి, చిక్కవరపు నాగమణి, కంబంపాటి లక్ష్మి, దేవినేని సులోచన రాణి, ఆళ్ళ దామయంతి, జస్థి శ్రీధర్,యనమండల సతీష్, బుజ్జి, మద్దినేని వెంకటేశ్వరావు, పడమట రంగారావు, కొండేటి వెంకటేశ్వరావు, రాధికా, మల్లేశ్వరి, కొమ్మరాజు సుధీర్, తుల్లిమిల్లి జాన్సి లక్ష్మి, చీమలదండు శివ రామకృష్ణ, మండవ అన్వేష్, షేక్ అభ్యులాజ్, జూపల్లి సురేష్, జనసేన నాయకులు పొదిలి దుర్గారావు, బీజేపీ నాయకులు డాక్టర్ ఫణికుమార్, నాదెండ్ల మోహన్, కానూరి శేషుమాధవి, నల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాదరక్షలు వితరణ చేసిన మైత్రి ఫౌండేషన్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మైత్రీ ఫౌండేషన్‌లి ఆధ్వర్యంలో స్థానిక ఎవిలిన్ ప్రాజెక్ట్స్ ఫర్ గర్ల్స్( షార్కి బాలికల వసతి గృహం)లో 50 మంది బాలికలకు సుమారు 15 వేల రూపాయలు విలువచేసే పాదరక్షలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లైఫ్ స్టైల్ ఫుట్ వెర్ మచిలీపట్నం యజమాని చొప్పర అనిల్ మరియు వారి స్నేహితులు రిహాన ట్రేడర్స్ (హైదరాబాద్) ఫయాజుద్దీన్ దాతలు సహకరించారు. ముఖ్య అతిథులుగా బందరు తాలూకా మహిళా సబ్ ఇన్స్పెక్టర్ పద్మ, ప్రముఖ న్యాయవాది, సంఘ సంస్కర్త లంకిశెట్టి బాలాజీ పాల్గొన్నారు. ఎస్ఐ పద్మ మేడం మాట్లాడుతూ ముఖ్యంగా సెల్ఫోన్ల వాడకాన్ని బాలికలు అలవర్చుకోవద్దని, భావి జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని, తద్వారా వారు ఆశ్రయం పొందిన వసతి గృహాలకు అండగా నిలబడాలని బాలికలకు దిశా నిర్దేశం చేశారు. లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మైత్రి ఫౌండేషన్ సంస్థ అనతి కాలంలోనే 320 పైగా సేవా కార్యక్రమాలను ముఖ్యంగా బాలబాలికలకు అందించి తాము ఉన్నామని మనో ధైర్యాన్ని కలుగజేస్తున్నారని, బాల బాలికలు కూడా చక్కగా మాతృభక్తిని, మాతృదేశాన్ని,



మాతృభాషని, మాతృ సంస్కృతి ఆచారాలను, అలవర్చుకుని జీవితంలో పైకి ఎదగాలని బాలికలకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి రాధాకృష్ణ, సభ్యులు భవాని, రమాదేవి, రమేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచింది తెలుగుదేశం పార్టీనేనని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీని స్థాపించిన ఎన్.టి.ఆర్. విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కార్మిక సంక్షేమం కోసం మధ్యతరగతుల వారి క్షేమం కోసం తెలుగుదేశం పార్టీ పుట్టిందని, ఆ నాడు కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు పార్టీ పుట్టిందని, పార్టీ స్థాపించిన 9 నెలల వ్యవధిలో అధికారంలోకి రావడం, ఆ నాడు నందమూరి తారకరామారావు సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ప్రజల్లోకి వెళ్ళారని, తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్న గర్వంగా సంతోషంగా ఉండాలని వారి అభ్యున్నతి కోసం నిరంతరం తెలుగుదేశం పార్టీ పనిచేసిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు, దళిత గిరిజన మైనారిటీ వర్గాలకు అభివృద్ధి సంక్షేమాన్ని కల్పించిన చరిత్ర ఆ నాడు ఏమీ లేని హైదరాబాద్‌కు అన్ని వసతులు కల్పించి ప్రపంచ స్థాయిలోనే అగ్రభాగాన నిలిపిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. నేడు ప్రతి దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ముస్లీం, మైనారిటీ, క్రైస్తవ వర్గాల వారంతా నేడు పసుపు జెండా పండుగ చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి పాలన, రామరాజ్యం నిత్యం ప్రజల్లో మోములో సంతోషాలు చూడటమే చంద్రబాబు లక్ష్యం అని ఆయన ముఖ్యమంత్రిగా చేయడమే ప్రతి పసుపు సైనికుడి లక్ష్యం అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు ఘంటశాల రాజమోహన్‌రావు, మండల రాంమోహన్‌రావు, బచ్చు రఘునాథ్, మోగావత్తు గోపి, గుంటూరు వినయ్, అడపా శ్రీను, షేక్ బాబావలి, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, గాలం శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నందిగామ, మ్యాచ్ 29, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ సహకారంతో తొర్రగుడిపాడు గ్రామంలో సర్పంచ్ చెరుకూరు హైమారావు గృహములో నిర్వహించారు. ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించిన అనంతరం సీనియర్ నాయకులు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోటేశ్వరరావు మాజీ ఎంపీపీ మన్నే కళావతి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరంకి వీరాస్వామిన్,తోట నాగమల్లేశ్వరరావు(బుజ్జి), హైమారావు, గాంధీ, వెంకట్రావు, పల్లెపోగు ప్రభుదాసు,మాదల సురేష్, సూర్యదేవర వెంకట్రావు, చావా మురళి,వాసిరెడ్డి రాంబాబు, కలకట్ల కార్తీక్, తానూరు వెంకటేశ్వర్లు, చెరుకూరు చందు, సుధాకర్, చావా వినయ్, వాసిరెడ్డి శరభయ్య, తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డైయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించబడుతుందని అవనిగడ్డ ఆర్.టి.సి డిపో మేనేజర్ కె హనుమంతురావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రజలు ప్రయాణ అవసరాలపై సూచనలు, సలహాలు ఇవ్వాలని డీఎం కోరారు.

## అరాచక పాలన ముగింపునకు సమయం వచ్చింది



**నందిగామ, మార్చి 29, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కాకాని నగర్‌లో పట్టణ తెదేపా కౌన్సిలర్లు తెదేపా నేతలతో కలిసి ఎన్డీఏ కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య సమక్షంలో దాసరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేయగా వారిని వారి కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ 4 సంవత్సరాల 10 మాసాలలో రాష్ట్ర ప్రజానీకాన్ని జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు.అభివృద్ధి లేదు పరిశ్రమలు, యువతకు ఉపాధి లేక రాష్ట్ర యువత భవిత పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయింది.రానున్న ఎన్డీఏ ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు యువతకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పించి డీఎస్సీ ని కూడా ప్రకటిస్తారు.రాష్ట్ర ప్రజానీకం ఓటు అనే ఆయుధంతో మే 13న జరగనున్న ఎన్నికలలో వైసిపి పార్టీని కూకటివేళ్ళతో సహా పేకలిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలోనా తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బరిలో ఎవరున్నా జనసేనదే గెలుపు - బొబ్బా పిలుపు.



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ అసెంబ్లీ బరిలో జనసేన అభ్యర్థిగా ఎవరు ఉన్న గెలుపు జనసేనదే అని బొబ్బ గోవర్ధన్ అన్నారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి వేణుగోపాలరావు ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన బొబ్బా గోవర్ధన్ మాట్లాడుతూ, తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి వాటాలో భాగంగా అవనిగడ్డకు జనసేన టికెట్ కేటాయించడంతో అవనిగడ్డ అసెంబ్లీ బరిలో నిలిచేందుకు ప్రయత్నిస్తున్న బొబ్బా గోవర్ధన్ నియోజకవర్గంలోని జనసేన టిడిపి ముఖ్య నేతలను వరుసగా కలుస్తూ తనకు అవకాశం వస్తే అందరూ సహకరించవలసిందిగా కోరుతున్నారు రానిపక్షంలో జనసేన అభ్యర్థిని గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా ఉండాలని చర్చలు జరుపుతున్నారు. నేడు రేపు అవనిగడ్డ సీటు అభ్యర్థి ఉత్కంఠతపై క్లారిటీ వచ్చే అవకాశం ఉండడంతో బొబ్బా వరుసబేటిలు చర్చనీయం అవుతున్నాయి.



## విశ్వాసులకు గుడ్ ఫ్రై డే సందేశం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమలోని పలు ప్రార్ధన మందిరాల్లో మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్) గుడ్ ఫ్రైడే సందేశాన్ని ఇచ్చారు. శుక్రవారం గుడ్ ఫ్రైడేని పురస్కరించుకుని జనసేన నియోజకవర్గ పార్టీ నాయకులు క్రిస్టియన్ వెంకట కృష్ణ నియోజకవర్గంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి సిలువ మార్గం నిర్వహించిన అనంతరం విశ్వాసులకు ఆశీసులు అందచేసి గుడ్ ఫ్రైడే సందేశాన్ని వినిపించారు. ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని శాంతి, దయ, ప్రేమతోనే సమాజం ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ భక్తి విశ్వాసాలను చాటుకోవాలన్నారు. క్రీస్తు బోదనలే ప్రపంచ శాంతికి మార్గాలని, ఏసుక్రీస్తు సమస్త మానవాళి కోసం ప్రాణ త్యాగం చేశారన్నారు. జీసెస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని కృష్ణ అన్నారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లో గల పలు చర్చిలలో ప్రార్ధనలు నిర్వహించి పలువురి పాస్టర్లను దుసాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మంచి చేసిన వారిని ఆశీర్వదించండి

**ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు**



**నందిగామ, మార్చి 29,మేజర్ న్యూస్:** పట్టణంలోని మెయిన్ బజార్ 5 వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరుగుతూ,ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది.నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్,



అనాసాగరం- డివి ఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసాము. బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం, నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం.. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు.నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# దివిసీమలో ఘనంగా గుడ్ ఫ్రైడే







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :దివిసీమలో** పలు ప్రాంతాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కోటగిరిలంకలోని ఆర్.సి.ఎం చర్చ్ ఫాదర్ సురేష్ మోర్ల సారథ్యంలో సీతాయలంక నుండి అవనిగడ్డ పుర వీధుల్లో సిలువ మార్గం నిర్వహించారు. విచారణ గురువులు సురేష్ మోర్ల, ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు, వైయస్ఆర్‌సిపి యువ నాయకుడు సింహాద్రి వికాస్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్‌లు కొద్ది దూరం సిలువ మోసారు. ఈ సందర్భంగా గొరుముచ్చు క్రీస్తురాజు వారికి ఆశీసులు అందించారు. అనంతరం భక్తులకు శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు, వికాస్‌లు మజ్జిగ పంపిణీ చేసి మాట్లాడారు. ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవడం ద్వారా శాంతియుత సమాజం ఏర్పడుతుందన్నారు. ఆర్.సి.ఎం చర్చ్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఫాదర్ సురేష్, క్రీస్తు రాజులు గుడ్‌ఫ్రైడే సందేశాన్ని వినిపించారు. విశ్వాసులు క్రీస్తు ప్రతిమను ముద్దాడి భక్తి విశ్వాసాన్ని చాటుకున్నారు. చివరిగా ప్రత్యేక ప్రార్ధనలు చేసి



విశ్వాసులకు దివ్యసత్ప్రసదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, వైస్ ఎంపిపి దిడ్ల కిరణ్, మాజీ ఎం.పి.పి దిడ్ల ప్రసాద్‌తో పాటు ఆర్.సి.ఎం చర్చ్ పరిధిలోని రెండు వేల మందికి పైగా విశ్వాసులు పాల్గొని ప్రార్ధనలు చేశారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే పర్వదినం..!









**గన్నవరం, మార్చి 29, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలోని ఆర్.సి. ఎం.చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రై డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన క్రైస్తవ భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

ఉదయం 9.30 గంటలకు శిలువను ఊరేగించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రార్ధనలు జరిగాయి. ఈ సంద ర్భంగా చర్చి పెద్దలు మాట్లాడుతూ క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయని, సత్యమార్గంలో ప్రజలు ఎలా నడవాలో క్షమాగుణం అలవరచుకొని తల్లి దండ్రుల పట్ల బాధ్యతగా ఎలా వ్యవహరించాలో బతికినంత కాలం యేసు క్రీస్తు వారి బోధనలను స్మరిస్తూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగ కరంగా ఉండాలో తెలియజేశారు. అనంతరం ఆరాధన గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ గుడ్ ఫ్రైడే వేడుకలలో సంఘ కాపరులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే శాంతి ర్యాలీలో ఎమ్మెల్యే





**నందిగామ, మార్చి 29, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్.సి.యం. చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం గాంధీ సెంటర్లో నిర్వహించిన శాంతి ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.. ఈ రెండు మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలని చెప్పారు. సమస్త మానవాళి కోసం ప్రభువైన యేసు రక్తం చిందించారని.. కరుణామయుడు మహా త్యాగమే గుడ్ ఫ్రైడే అని.. జీసస్ జీవితమే మానవాళిని గొప్ప సందేశన్నారు. అనంతరం దైవ సేవకుల నుండి శాసనసభ్యులు ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్.సి.యం. సంఘస్తులు పాల్గొన్నారు.



పెదకాకాని, మేజర్ న్యూస్ : ఆర్.సి.యం చర్చ్ నంబూరులో ఈస్టర్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా చర్చి

### నంబూరు ఏసు పవిత్ర హృదయం పుణ్యక్షేత్రంలో..

# ఘనంగా ఈస్టర్ వేడుకలు



ఫాదర్ రెవరెండ్ పోచో ట నవీన్ వాక్యోపదేశం చేయుచు ఈస్టర్ పండు గ అనగా అసత్యంపై సత్యం గెలిచిన రోజు చీకటిపై వెలుగు గెలి చిన రోజు అన్యాయంపై న్యాయం గెలిచిన రోజు మరణంపై ఉత్థానం గెలిచిన రోజు అందుకే యావత్ ప్రపంచం యేసు పునరుద్ధాన దినం ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని ప్రసంగించి యావత్ ప్రపంచం కూడా ఏసుప్రభువు మార్గంలో నడిచిన యెడల ప్రపంచ శాంతి సమాధానములతో ఉండు నని ప్రసంగించారు. క్రీస్తు పునరుద్ధానం ద్వారా ఆయన వసగే శాంతి సమాధానములు సంతోషం ప్రేమతో మానవాళి జీవితాలకు చేకూరాలని ఆశీర్వదించి ప్రార్థించారు. మనమందరం ఉద్ధాన ప్రజలుగా జీవిస్తూ ఆ ఉత్థాన ప్రభువునకు సాక్షులుగా ఉండాలని బోధించారు. చర్చి కన్వీనర్ డాక్టర్ కూచిపూడి మోహన్ రావు ఈస్టర్ శు భాకాంక్షలు తెలియజేస్తూ ఏసుప్రభువు తెలియజేసిన మార్గంలో నడుచుకొని క్రమశిక్షణ విశ్వాసము పెంపొందించుకోవాలని కోరారు. మధుర శేషయ్య దంపతులను సంఘస్తులు కృతజ్ఞతతో శాలువాతో సత్కరించారు క్రీస్తు పునరుద్ధానము దినమును గుర్తుగా బాణాసంచా పేల్చి ఆనందాన్ని సంగస్తులు వ్యక్తపరిచారు. అనంతరం పునర్జీవానికి సంకేతముగా ఈస్టర్ కోడిగుడ్లను ఆశీర్వదించి విశ్వాసులకు అందజేశారు. చర్చి పెద్దలు కోడూరు కనకరాజు, వల్లభాపురం హృదయరాజు, డీరన్ కిరణ్ కుమార్, యూత్ కోఆర్డినేటర్ పల్లపాటి సురేష్ తదితరులు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు యూత్ వారు దళ సభ్యులు దీక్షాపరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కొరకే యేసు ప్రభువు జీవితం అంకితం




పెదకాకాని మేజర్ న్యూస్: ప్రపంచ మానవాళి శాంతి కోసం లోకరక్షకుడు ఏసు ప్రభు జీవితం అంకితమైందని త్యాగాలమయమైన ఆయన జీవిత క్రమం భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమని ప్రతి ఒక్కరూ అనుసరించదగ్గ మార్గమని రెవరెండ్ ఫాదర్ పూదోట నవీన్ తెలిపారు. శుక్రవారం నంబూరు గ్రామంలో యేసు పవిత్ర హృదయ పుణ్యక్షేత్రం ఆర్.సి.యం చర్చ్‌లో గుడ్ ఫ్రైడే కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో భా గంగా యేసు సిలువ మార్గం 14 స్థలాలలో ఏసుప్రభు వారు మానవాళి కోసం అనుభవించిన కష్టాలు నష్టాలు బాధలు శ్రమలు ఏ విధంగా అనుభవించారనేది రూపకం ద్వారా ప్రజలకు తెలిసే విధంగా విశ్వాసులు అనుసరించంగా నంబూరు గ్రామంలో 14 స్థలాలలో పాదయాత్ర ద్వారా ప్రదర్శన ద్వారా తెలియజేశారు. దృశ్యరూపకం డీజేల మధ్య ప్రభువు వాక్యాలు తెలియజేసే విధంగా పురవీధులలో ప్రదర్శించడం జరిగింది. సిలువ మార్గం అయిపోయిన తర్వాత శిలువ ప్రార్థన ఫాదర్ రెవరెండ్ పూదోట నవీన్ ఘనంగా నిర్వహించి ప్రభువారి ఆశీస్సులు అనుగ్రహ లు మానవాళికి అందాలని ప్రార్థన చేయడం జరిగింది. అనంతరం చర్చి ప్రాంగణం లో 1000 మందికి విశ్వాసులకు దీక్షాపరులకు సంఘ సభ్యులకు ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది. చర్చి కన్వీనర్ డాక్టర్ కూచిపూడి మోహ న్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఘనంగా



నిర్వహించుకున్నటువంటి ఈ కార్యక్రమాలకు సహకరించిన సంఘ పెద్దలు,విశ్వాసులకు దీక్షా పరులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో దీక్షాపరులు సంఘస్తులు విశ్వా సులు మరియు దళ సభ్యులు చర్చి పెద్దలు, డికన్ థామస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 536వ ఉరుసు మహోత్సవం

### భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా ఏర్పాట్లు

### దర్గా కార్యనిర్వాణాధికారి ముక్తార్ భాష

పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని గ్రామంలో వేంచేసియున్న శ్రీ హజరత్ సయ్యద్ బాజీ షాహిద్ ఆవులియా బాబా వారి 536వ, ఉరుసు మహోత్సవం ఏపీ రాష్ట్ర వక్ఫ్‌బో వారిచే అతి వైభవపేతముగా నిర్వహించనున్నట్లు దర్గా కార్యనిర్వహణాధికారి ముక్తార్ భాష,అసిస్టెంట్ సెక్రటరీ ఆదాం షఫీలు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో భక్తులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడే వారిని అన్నారు. ప్రస్తుతం ఉన్నతాధికారుల సహాయ, సహకారాలతో సుమారు రూ. రెండు కోట్లతో దర్గా చుట్టూ ప్రహరీ, దర్గా నుండి గేటు వరకు సీసీ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా పెదకాకాని కెనరా బ్యాంక్ వారి సహకారంతో జనరేటర్ అందించినట్లు తెలిపారు. సుమారు 1000 మంది భక్తులు విశ్రాంతి



తీర్చుకొనుటకు షెడ్లు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్త్రీలకు స్నా నపు గదులు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ఉన్నతాధికారులు ఇంకా సహాయ సహకా రాలు అందించే సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు గదులు ఏర్పాటు చేయనున్నట్లు తెలి పారు. దర్గాను అభివృద్ధి పథంలో నడిపించ చేందు కు తన సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. ఏప్రిల్ 8 సోమవారం సాయంత్రంచాందిని అలంకారం, రాత్రి గం.10లకు బాబా వారి గంధం, గుర్రంపై ఊరేగింపుగా బయలుదేరునని తెలిపారు. మంగళ వారం సాయంత్రం గం.3లకు భక్తులకు గంధం పంచుట జరుగునని తెలిపారు. ఉరుసు మహోత్స వమునకు వచ్చు భక్తులను దృష్టిలో పెట్టు కొని ఏ ర్పాట్లు అన్నీ పూర్తి చేసినట్లు తెలిపారు. అనం తరం ఉరుసు మహోత్సవము గోడ పత్రికను ఆవి ష్కరించారు. కార్యక్రమంలో దర్గా సిబ్బంది సత్తా ర్, నాగభూషణం, ఇమ్రాన్ పాల్గొన్నారు.



### కత్తితో కానిది కరుణతో సాధ్యం

**క్రైస్తవ సోదరులతో ఆర్బీఎం చర్చిలో డాక్టర్ పెమ్మసాని**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కత్తితో సాధ్యం కానిది కరుణతో సాధించగలం. కక్షతో సాధించలేనిది క్షమాభిక్షతో సాధించగలం అన్న ఏసు వాక్యాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి' అని గుంటూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుం టూరులోని స్థానిక ఏటుకూరు ఆర్బీఎం చర్చ్ లో శుక్రవారం జరిగిన గుడ్ ఫ్రైడే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో ఉన్నవారికి తాము మేలు చేయడానికి వచ్చామని, నిజమైన సేవ చేయాలని వచ్చిన తమకు సహకరించాలని కో రారు. అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజ నేయులు మాట్లాడుతూ మానవజాతి బాగుకోసం యేసు శిలువ ఎక్కారని అన్నారు. వెలుతురు వైపు చూడాలి అభివృద్ధి వైపు అడుగులు వేయాలే తప్ప ప్రజలను యాచకులను చేసి, వెన్నెముకలు విరగ్గొట్టే నాయకులను దరి చేరనివ్వకూడదని తెలిపారు. అనంతరం ఫాదర్ బాలసౌరి ఇరువురు నాయకులను ఉద్దేశించి ప్రార్థనలు చేసి, ఆశీర్వాదం అందజేశారు.

### టీడీపీ కార్యాలయంలో ఘనంగా 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని శ్రీనివాసరావు పేట మెయిన్ రోడ్డు వద్ద టీడీపీ కార్యా యంలో టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా.. టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి.. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివంగత నేత ఎన్టీఆర్ స్ఫూర్తితో.. ఆయన ఆశయాలే లక్ష్యాలుగా.. ముందుకు తీసుకెళ్తా.. ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈరెంటి వర ప్రసాద్, మానం పద్మ శ్రీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గుంటూరు బాప్టిస్ట్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలకు హాజరైన గళ్ళా మాధవి**

క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పర్వదినాల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. ఏసుప్రభు వుకు శిలువ వేసిన రోజుకు గుర్తుగా... ప్రతి సంవత్సరం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే జరుపుకుంటారు. ఈ సందర్భంగా గుంటూరు బాప్టిస్ట్ చర్చిలో గుడ్‌ఫ్రై డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుం టూరు పశ్చిమ నియోజకవర్గం 44 వ వార్డ్‌లో తిరుపతమ్మ తిరునాళ్ల సం దర్భంగా ఘనంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుం టూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పాల్గొన్నారు.

### పొన్నూరులో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుక




పొన్నూరు మేజర్ న్యూస్ : 43వ వసంతంలోకి తెలుగుదేశం పార్టీ అడుగుపెడుతున్న సందర్భంగా జండా వందనం కార్యక్రమాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగింది.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 42 వసంతాలు పూర్తిచేసుకుని 43 వ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా పొన్నూరు తెలుగుదేశం, జనసేన నాయకుల మధ్య జండా వందనం చేసి, కేకును కట్ చేసి, నందమూరి తారక రామారావు, ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తో పాటు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 19వ వార్డులో టీడీపీ ఎన్నికల ప్రచారం

**పొన్నూరు మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని 19వ వార్డులో పర్యటిస్తూ తెలుగుదేశం-జనసేన-బిజెపి ప్రకటించిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ 6 లోని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ మహిళలకు, యువతకు, ప్రజలకు తెలియజేస్తూ, వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్. ఈ సందర్భంగా ప్రజలు నీళ్ళకు చాలా ఇబ్బంది పడుతున్నామని చాలా దూరం వెళ్లాల్సి వస్తుందని విన్నవించారు. మున్సిపాలిటీ వాటర్ పంపులు ఏర్పాటు చేసి మాకు నీళ్ల సమస్య లేకుండా చూడాలని కోరారు. వృద్ధులకు, మానసిక వికలాంగులకు, సొంత ఇల్లు ఉందని కరెంటు బిల్లు ఎక్కువ వస్తుం దన్న నెపంతో పెన్షన్ ఆపేశారని ,మాకు తిరిగి పెన్షన్లు ఇప్పించవలసిందిగా వారు కోరారు.స్మశానానికి ఉన్న స్థలం సరిపోవటం లేదని దానిని డెవలప్ చేసి చుట్టూ కాంపౌండ్ వాల్ ను నిర్మించవలసిందిగా అక్కడి ప్రజలు కోరారు.తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఇల్లు స్థలాలు ఉండి కట్టుకోవడానికి లోన్లు మంజూరు చేశారు. మరల తిరిగి మీరే మాకు ఇల్లు కట్టుకోవటానికి లోన్లు ఇప్పించవలసిందిగా కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మా సమస్యలను మీరే పరిష్కరించాలని నరేంద్ర కుమార్ కోరారు.ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అధికారంలోకి రాగానే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని వార్డులోని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల మహిళలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక తెలుగుదేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ శుక్రవారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో అన్న నందమూరి తారక రామారావు ఆంధ్రరాష్ట్రాన్ని చులకనగా చూస్తున్న తరుణంలో ఆంధ్ర రాష్ట్ర వాసిని తెలుగు వారి ఆత్మ గౌరవానికోసం తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని, బడుగు బలహీన వర్గాల వారికి స్థమూచిత స్థానాన్ని ఇస్తూ నీ రాజకీయాల్లోకి తీసుకొచ్చారాని అదే ఆశయాలను కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు కూడా కొనసాగుతున్నారని అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగురా ష్ట్రాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే జరిగిందని తెలియచేసారు.

## ఉగాది వేడుకలకు మద్రాసు యూనివర్సిటీ నుంచి ఆహ్వానం



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన మద్రాస్ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో క్రోధి నామ ఉగాది సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్నట్లు మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ కవులకు రచయితలకు ఆహ్వానం పంపింది. తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీ రత్న నూతక్కి పూర్ణప్రజ్ఞా చారినీ మద్రాస్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలలో పాల్గొనాలని ఆహ్వానం పంపింది. ఈ సందర్భంగా ప్రజ్ఞాచారి మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన మద్రాస్ విద్యాలయంల నిర్వహిస్తున్న కవి సమ్మేళనానికి నాకు ఆహ్వానం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయ తెలుగు శాఖ వారు నన్ను గుర్తించి ఆహ్వానించినందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే టీడీపీ ఆవిర్భావం

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామినేని



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తుళ్లూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాటా అప్పారావు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు..ఎప్పటికీ అదే తెలుగుదేశం పార్టీ మూలసిద్ధాంతం అని అన్నారు. అదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో ప్రజల పార్టీ, పేదల పార్టీ అయిన తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కాటా అప్పారావు మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కులో సమానభాగం, రాజకీయాల్లో సుస్థిర స్థానం కల్పించిన ఘనత ఎన్టీఆర్, దక్కుతుందన్నారు.. నిరుపేదలకు పూరిళ్ల స్థానంలో పక్కా ఇళ్లు కట్టించి ఇచ్చిన తెలుగుదేశం పార్టీని, తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్‌ను ప్రతి ఒక్కరి గుండెల్లో సుస్థిర స్థానం ఉందని అన్నారు అదేవిధంగా రాజధాని అమరావతి కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అమరావతి రైతాంగం పడుతున్న కష్టాలు నెరవేరే రోజులు దగ్గరకు వచ్చాయని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో అంకుటిత దీక్షతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని దశదిశలు వ్యాపింపచేసిన పార్టీ తెలుగుదేశం మాత్రమే అని అన్న నందమూరి ఆశయాలతో అదేస్ఫూర్తితో ముందుకు తీసుకుని వెళ్తోన్న చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం సంతోషదాయకమని అన్నారు. జనసేన భాజపా తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా తెనాలి శ్రావణ కుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గుజ్జనగుండ్లను అభివృద్ధి చేస్తా..



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమలో అత్యంత వెనుకబడిన ప్రాంతం 39వ డివిజన్‌లోని గుజ్జన గుండ్ల అని, తాను గెలిచిన వెంటనే గుజ్జనగుండ్లను అభివృద్ధి చేసి చూపిస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి హామీనిచ్చారు. శుక్రవారం 39వ డివిజన్ కళ్యాణి నగర్ , రైల్వే ట్రాక్, గురుకుల పాఠశాల, నాయి బ్రాహ్మణ కాలనీల్లో మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భముగా డివిజన్ లో పర్యటించిన ఆమెకు సమస్యలు స్వాగతం పలికాయి. అనేక చోట్ల డ్రైనేజ సమస్యల వలన రోగాలు ప్రబలుతు న్నాయని తమను పట్టించుకునే నాధుడు లేరని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ గుజ్జనగుండ్ల ప్రాంతంలో ముస్లింలు అధికంగా నివసిస్తున్నారని వారి ఓట్లతో గద్దెనెక్కిన వైసీపీ ఏ ఒక్క మైనారిటీకి అండగా నిలవలేదని ఆడపిల్లలు ఉంటె దుల్హన్ పథకం కింద తాము ఆంక్షలు లేకుండా రూ.50,000లు ఇచ్చేవార మని, 2019 ఎన్నికల ముందు లక్ష రూపాయలు ఇస్తానన్న వైసీపీ నాలుగు న్నరేళ్లుగా దాని ఊసు ఎత్తకుండా చివరి ఆరు నెలల ఉన్నపుడు 1లక్ష ఇస్తా నని దానికి అమ్మాయి 10వ తరగతి చదివి ఉండాలని ఆంక్షలు విధించిన వైసీపీ బుద్ధి చెప్పాలని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంక్షలు లేకుండా 1లక్ష రూపాయలు ఇస్తామని హామీనిచ్చారు. వక్ఫ్ బోర్డు భూములు రక్షిస్తామని, మైనారిటీలను ఆర్థికంగా పైకి తెస్తామని మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సింగంశెట్టి వీరయ్య, రుస్తుంబాబు, శ్రీకాంత్, షేక్ రఫీ, వల్లమ్ శెట్టి వీరయ్య, ఈశ్వర్, మస్తాన్ వలి, బాజీ , వెంకటేశ్వరావు, సుబ్బారావు, ఆరోగ్యరావు, నిరీక్షణ రావు, ప్రభుదాస్, బాల కోటమ్మ, జనసేన అధ్యక్షుడు చేజర్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం...



**మంగళగిరి,మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా సమష్టిగా కృషి చేద్దామని,చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలన్నదే మన లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని మంగళగిరి టీడీపీ సీనియర్ నాయకులు,యూనిట్ ఇంచార్జ్ రంగిశెట్టి నరేంద్ర(బాబీ) అన్నారు. నగర పరిధిలోని కొత్తపేట 2 వ వార్డు లో శుక్రవారం వార్డు ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ ప్రకటించిన సూపర్-6 పథకాలను వివరించాలన్నారు. ఎన్నికల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల్లోనే ఉండాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని సూచించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలు మేరకు రానున్న ఎన్నికల్లో మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి లోకేష్ గెలుపు కోసం ప్రతి రోజు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందం అబద్దయ్య,సుఖమంచి గిరిబాబు,తాడిగిరి సుధీర్, ఏడుకొండలు, అప్పారావు, షేక్ హుస్సేన్,పూజల శ్రీను,మల్లేశ్వరరావు, దుర్గారావు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**మంగళగిరి,మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళగిరి పట్టణ,మండల పరిధిలోని వివిధ చర్చిలలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.చర్చి ప్రాంగణాలు కిటకిటలాడయి. క్రైస్తవులు భక్తి గీతాలను ఆలపించారు.ఈ సందర్భం



గా పాత మంగళగిరి మంచి కాపరి లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ దాసి పాల్ మాట్లాడుతూ సర్వమానవాళి సౌభ్రాతృత్వం కోసం యేసు తన రక్తాన్ని చిందించారని కొనియాడారు. మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి, త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. బాప్టిస్ట్ పేట లోని జీసస్ గాస్పెల్ ప్రార్థన మందిరం పాస్టర్ రెవరెండ్ బిషప్ రావూరి మోషే బాబు మాట్లాడుతూ క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు.ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## పొన్నూరులో ఎస్టీలతో వైసీపీ ఆత్మీయ సమావేశం

### ఎస్టీలను అన్ని రకాలుగా ఆదుకుంటాం : అంబటి మురళి హామీ

**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరు వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎస్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొన్నూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ టి లకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానని వారి సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్

**పొన్నూరు మేజర్ న్యూస్ :** చట్టానికి విరుద్ధంగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని అర్బన్ సిఐ పి భాస్కర్ హెచ్చరించారు. పొన్నూరు పట్టణం రైలు పేట వివేకానంద విగ్రహం సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 3300/-రు. నగదును స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు అర్బన్ సిఐ పి.భాస్కర్ తెలిపారు. ఎ ఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ పోతురాజు సిబ్బంది పాల్గొన్నారు

# 4 ఏళ్లలో 8,03,612 ఫిర్యాదులు

(మొదటిపేజీ తరువాయి)

ఇందుకోసం బటన్ నొక్కానని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పడం అవాస్తవం, సత్య దూరమ'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. తన పాలనలో అవినీతి లేదని సీఎం సెల్ఫ్ సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో సామాన్యుడు ఎలా నగిలిపోయాడో... అవినీతి ఎంతలా తాండవం చేసిందో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని అన్నారు. ఈ ముఖ్యమంత్రి 14400 అనే నంబర్ కి ఫోన్ చేసి అవినీతిపై ఫిర్యాదు చేయండి అని చెప్పారు... ఆ నంబర్ కి వచ్చిన ఫిర్యాదులూ గత నాలుగేళ్లలో 8,03,612.. ఇందులో మంత్రులు, వారి పేషీలపై 2,16,803 ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవం అని వెల్లడించారు. అలాగే అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4,39,679 ఫిర్యాదులు వెళ్ళాయన్నారు. వైసీపీ పాలనలో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకున్న ముఖ్యమంత్రి ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఆయన, ఆయన క్యాబినెట్ మంత్రులు, శాసనసభ్యుల అవినీతిపై పత్రికలు పుంఖాను పుంఖాలుగా కథనాలు ప్రచురించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... "వైసీపీ పాలనలో అవినీతికి తావులేదు. ఇప్పటి వరకు ఇటువంటి పాలన రాష్ట్రంలో ఎవరు చేయలేదని వైసీపీ నాయకులు, ప్రభుత్వ సలహాదారులు పదే పదే చెబుతున్నారు. ప్రతిపక్ష పార్టీగా జనసేన పార్టీ కొన్ని ప్రభుత్వ శాఖల్లో జరిగిన అవినీతిని ఆధారాలతో సహా బయటపెట్టాం. విద్యాశాఖలో జరిగిన అవినీతి, పాల వెల్లువలో అవినీతి, ఆర్థిక శాఖలో దారిమళ్లిన రూ. 91 వేల కోట్లు గురించి, జగనన్న కాలనీల పేరుతో కొన్న స్థలాల్లో జరిగిన అవినీతి గురించి గణాంకాలతో సహా ప్రజల ముందు పెట్టాం. ప్రభుత్వం తన పని తీరు మార్చుకుంటుంది... ముఖ్యమంత్రి ఆలోచన విధానంలో మార్పు వస్తుంది.. అంతిమంగా ప్రజలకు మేలు జరుగుతుందని మా ప్రయత్నం మేము చేస్తే ... ప్రభుత్వం మాత్రం పని తీరు మార్చుకోకుండా మాపై దాడులు, వ్యక్తిగత విమర్శలకు మాత్రమే పరిమితమైంది.

**లక్షల్లో ఫిర్యాదులు వస్తే ఏం చర్యలు తీసుకున్నారు..?**

ప్రభుత్వ శాఖల్లో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచాల పేరుతో ప్రజలను ఇబ్బంది పెడితే 14400 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయండి. తక్షణమే దానిపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హోదాలో జగన్ స్వయంగా చెప్పారు. ఈ నాలుగేళ్లలో 14400 ఫోన్ నెంబర్ కు 8,03,612 ఫిర్యాదులు వచ్చాయి. తమ ప్రభుత్వంలో రూపాయి కూడా అవినీతి జరగలేదని చెబుతున్న ఈ ముఖ్యమంత్రి ఇన్ని లక్షల ఫిర్యాదులు వెల్లువెత్తితే తీసుకున్న చర్యలు శూన్యం. అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి ఏడాది ప్రెస్ మీట్ పెట్టి ఈ ఏడాది ఇన్ని ఫిర్యాదులు వచ్చాయి.. ఇంతమందిని సస్పెండ్ చేశాం.. ఫలానా చర్యలు తీసుకున్నాం అని వెల్లడిస్తారు. ఈ ఐదేళ్లలో ఏసీబీ అధికారులు ప్రెస్ మీట్ పెట్టిన పాపాన పోలేదు. తాహసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చిన్న చిన్న అధికారుల అవినీతిపై చర్యలు తీసుకునే ఏసీబీ అధికారులు... మంత్రులు, శాసనసభ్యులపై వచ్చిన ఫిర్యాదులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు...? ఎవరి ఒత్తిడి మేరకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలి. అధికారుల రివ్యూ మీటింగ్ లో ఏసీబీ డీజీ ఎవరు అని ముఖ్యమంత్రి అడిగారంటే... పరిపాలనపై ఆయనకు ఎంత శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు

**అవినీతికి పాల్పడమని మంత్రులే ఒత్తిడి చేస్తున్నారు**

కొన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి తాండవం చేస్తోంది. వందల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. టీచర్ల బదిలీల్లో వందల కోట్లు అవినీతి జరిగింది. ఒక మంత్రి గారు అయితే ఒక సీనియర్ ఐఏఎస్ అధికారికి రూ. 100 కోట్ల ఆఫర్ ఇచ్చారు. తాను చెప్పింది చేయాలని ఒత్తిడి తెచ్చారు. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తన సొంతూరికి బదిలీ చేయాలని అడిగితే మంత్రి గారు రూ. 10 లక్షలు తీసుకున్నారు. ఇంకో ఇంజనీర్ రూ. 15 లక్షలు ఇవ్వడంతో ఆయన్ను బదిలీ చేసి... రూ.10 లక్షలు ఇచ్చిన అధికారికి మొండి చేయి చూపించారు. పోలీస్ శాఖకు బాస్ గా ఉన్న డీజీపీ ఏసీబీ డీజీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇన్ని లక్షల ఫిర్యాదులు వస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు...? ఎవరి ఒత్తిడి మేరకు ఈ ఫిర్యాదులు బయటకు రాకుండా తొక్కి పెట్టారో ప్రజలకు వివరించాలి.

**ఐ.ఐ.ఎం. నివేదికను తొక్కిపెట్టారు**

రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అలహాబాద్ వారు ఒక నివేదిక ఇస్తే దాన్ని కూడా తొక్కి పెట్టారు. వారి సూచనలు అమలు చేయడం సాధ్యం కాదని బుట్టలో పడేశారు. నీతినిజాయతీతో పని చేస్తున్న అధికారులను ఈ ప్రభుత్వం నలిపేస్తోంది. కొంతమంది అధికారులు ప్రభుత్వ యంత్రాంగాలను దుర్వినియోగం చేయాలని చూస్తున్నారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ అధికారులు దృష్టిసారించాలి. రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో అవినీతికి పాల్పడ్డ ప్రతి



ఒక్కరిపై చర్యలు తీసుకుంటామ"ని స్పష్టం చేశారు.

**నేటి నుంచినుంచే పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం**

ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పర్యటన వివరాలను మనోహర్ ప్రకటించారు. "రేపటి నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. తొలి విడతలో దాదాపు 10 నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తారు. ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకు తాను పోటీ చేస్తున్న పిఠాపురంలో ఉంటారు. బహిరంగ సభతోపాటు పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారు. 3న తెనాలి, 4న నెలిమర్ల, 5న అనకాపల్లి, 6న యలమంచిలి, 7న పెందుర్తి, 8న కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. 9వ తేదీన ఉగాది వేడుకలు పిఠాపురంలో నిర్వహించుకొంటారు. 10వ తేదీన రాజోలు, 11న పి.గన్నవరం, 12న రాజానగరం నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్క జనసైనికుడు, వీరమహిళ, జనసేన నాయకులు విజయవంతం చేయాలి" అని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, చిలకం మధుసూదన్ రెడ్డి, పార్టీ నాయకులు గాదె వెంకటేశ్వరరావు, చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, చిల్లపల్లి శ్రీనివాస్, అక్కల రామ్మోహన్ రావు, డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్, వేగుళ్ల లీలాకృష్ణ, మండలి రాజేష్ పాల్గొన్నారు.



## జస్టిస్ జగన్నాథరాజు సేవలు అత్యున్నతమైనవి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి గా పనిచేసి ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు జడ్జిగా పనిచేసిన దాట్ల జగన్నాథ రాజు సేవలు న్యాయవ్యవస్థలో సుస్థిరమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. జస్టిస్ జగన్నాథరాజు కుటుంబ సభ్యులు అమెరికాలో ఉద్యోగం చేస్తూ వారి తండ్రి పనిచేసిన మచిలీపట్నంలో సేవా కార్యక్రమం చేయాలని లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ ద్వారా మచిలీపట్నం మల్కాపట్నంలోని బాలుర సమికృత బాలుర వసతి గృహంలో 20 వేల రూపాయలతో సేవా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్లోని 60 మంది పిల్లలందరికీ దుప్పట్లు, టవల్స్, రెండు సీలింగ్ ఫ్యాన్లు, పౌష్టికఆహార ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ తల్లిదండ్రుల మీద ప్రేమతో దాట్ల శ్రీనివాస్ వర్మవారి సతీమణి జంపాని అనిత వారిపేరు మీద మంచి సేవా కార్యక్రమం చేయటం అభినందనీయమని అన్నారు. మచిలీపట్నంలో కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా పనిచేసిన జగన్నాథరాజు పదవికే వన్నె తెచ్చే విధంగా సేవలు అందించారని అన్నారు. నేటి యువ తరంకి ఇది ఏంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో 15 వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, హాస్టల్ వార్డెన్ తమ్ము శ్రీనివాసరావు, గ్రంధివిజయ్ కుమార్, గ్రంధి వరలక్ష్మి ,మాజీ అదనపుపబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, కోటక్ మహేంద్రబ్యాంకు ఉద్యోగి తాడేపల్లి రమేష్,ప్రముఖ వ్యాపారవేత్త మేకల వాసుదేవ నారాయణ,లంకిశెట్టిసాయి లక్ష్మి,కూతని ఈశ్వర రామ ఆంజనేయులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు





**కంచికచర్ల మార్చి 29 మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం క్రైస్త సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపారు. ఏసుక్రీస్తు దీవెనలు మనందరి కుటుంబాల పై ఉండాలని ప్రార్థన చేస్తూ సిలువలను భుజాలపై మోస్తూ కంచికచర్ల పురవీధుల్లో శిలువ ప్రదర్శన నిర్వహించారు. కరుణామయుడైన ఏసుక్రీస్తు మనం చేసిన పాపాలను తనపై వేసుకొని సర్వ మానవాళి రక్షణ కొరకు ఆయన ప్రాణాలను మనకోసం అర్పించి, ప్రాణ త్యాగం చేసిన ప్రభువు యేసుక్రీస్తు అని ఆర్.సి.యం చర్చి ఫాదర్ పేరం దత్తు కొనియాడారు. జీసస్ జీవితమే మానవాళికి గొప్ప సందేశం అన్నారు.

సమస్త మానవాళి కోసం ప్రభువైన యేసు రక్తం చిందించారు అన్నారు. కరుణామయుని మహా త్యాగమే గుడ్ ఫ్రైడే అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు సంఘ బిడ్డలు పాల్గొన్నారు.

## గన్నవరం నియోజకవర్గం వైసీపీలో భారీగా చేరికలు

**గన్నవరం, మార్చి 29, మేజర్ న్యూస్ :** మండల పార్టీ అధ్యక్షుడు నక్క గాంధీ, మండల జేఏసీ కన్వీనర్ అవిర్నేనేని శేషగిరిరావు, బాపులపాడు మండల ఎంపీపీ ఎర్రగోళ్ల నగేష్, కృష్ణాజిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు, ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బి సి సెల్ జనరల్ సెక్రటరీ. చెన్నుబోయిన శివయ్య తోపాటు దాదాపు 60 మంది సభ్యులు టిడిపిని వీడి గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్ సమక్షంలో వైసీపీ చేరారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివయ్య 30 ఏళ్ల రాజకీయ జీవితంలో బాపులపాడు మండల పార్టీ అధ్యక్షుడిగా, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ టిడిపి బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా పనిచేస్తూ ఉన్నాను. ఈ సదర్భంగా శివయ్య మాట్లాడుతూ టిడిపి పార్టీలో బీసీలు అణచివేతకు గురవుతున్నారని విమర్శించారు. దీన్ని ఎన్నో సార్లు పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సరి చేయాలని ప్రయత్నించిన వారు సైతం బీసీలను తక్కువ చూపుతో చూస్తున్నారని దీనికి నేను తీవ్ర మనస్థాపానికి గురై పార్టీ మారాలని నిర్ణయం తీసుకున్నానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు పెద్ద పేట వేస్తున్నారని, మంత్రివర్గంలో సముచిత స్థానం కలిగిస్తున్నారని అంతేకాకుండా దిగువ స్థాయిలో ఉన్న కార్యకర్తలను సైతం ప్రతి ఒక్కరిని గుర్తిస్తున్నారని తెలిపారు. మా



నియోజకవర్గ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ నేను ఏ పార్టీలో ఉన్న నాకు ఈ అవసరం ఉంది అన్న అని తెలియజేయడంతోనే వెను వెంటనే సమస్య ఏదైనా కానీ తగు పరిష్కారాన్ని అందిస్తారని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మా నాయకుడు జగన్మోహన్ రెడ్డికి, మా శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ కి నేను నా వంతు కృషి చేస్తానని అన్నారు.

# అవనిగడ్డలో తాగు నీటి ఇబ్బందులు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో పంచాయితీ కులాయిల ద్వారా తాగు నీరు రాక గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అన్నారు. శుక్రవారం ఆయన 3 వ వార్డులో ఉన్న అడుగంటిన తాగు నీటి చెరువును మీడియా మిత్రులకు చూపించి మాట్లాడారు. గత కొన్ని రోజులుగా మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నియోజకవర్గ ప్రధాన కేంద్రం అయిన అవనిగడ్డలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే నియోజకవర్గంలోని తీర ప్రాంత ప్రజలు వేసవిలో ఎన్ని ఇబ్బందులకు గురౌతున్నారో పరిస్థితి అర్ధం చేసుకోవచ్చున్నారు. అవనిగడ్డ పంచాయితీలో గడిచిన గ్రామ సభల్లో తాగునీరు, డ్రైనేజీల అభివృద్ధి గురించి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టించుకోకపోవడం భాదాకరం అన్నారు. అవనిగడ్డ నడి ఒడ్డున 13 ఎకరాల విస్తీర్ణం గల మంచినీటి చెరువు ఉన్నప్పటికి ఆ చెరువును అధికారుల నిర్లష్యంతో మంచినీటితో నింపలేకపోయారని, దీనివల్ల చుట్టుప్రక్కల సైతం భూగర్భ జలాలు అడుగంటాయన్నారు. గత 10 సంవత్సరాల క్రితం అవనిగడ్డలో ప్రజలకు త్రాగునీరు పుష్కలంగా అందేదని గుర్రపుచెరువు దగ్గర నుండి సుమారు కోటి రూపాయల పైబడి నిర్వాహణతో ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేసి తాగునీరు అందించిన సదుపాయం అప్పటి ప్రభుత్వం అభివృద్ధి చేసినప్పటికి తక్కువ సమయంలోనే అవి వినియోగంలోకి రాకుండా పోయాయన్నారు.

పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో అవనిగడ్డ ప్రజలకు డైరెక్ట్ బోరు వాటర్‌నే అందిస్తున్నారని జనసేన పార్టీ తరుపున అనేక పర్యాయాలు చెరువును అభివృద్ధి చేసి ఫిల్టర్ చేసిన శుద్ధమైన మంచినీటిని అందించాలని అర్జీలు సమర్పించినప్పటికి అధికారులు బుట్టదాఖలు చేశారన్నారు. ఎండలు ముదురుతున్న సమయంలో తాగునీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో గ్రామస్థులు బెంబేలు ఎత్తుతున్నారని పాలకులు, అధికారులు స్పందించి రెండు రోజుల్లో తాగునీరు అందించకపోతే గ్రామస్థుల సహకారంతో పంచాయితీ కార్యాలయం ముందు దీక్ష చేస్తామని రాయపూడి హెచ్చరించారు.

# పేదవాడి చెమట చుక్కల నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం



**నందిగామ, మార్చి 29, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్‌లో శుక్రవారం జాతీయ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతల బృందంతో కలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొని అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు పుట్టినరోజు వేడుకలల ఎన్డీఏ కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నేతలకు పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా పూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని ప్రకటించారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారు.బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అంటూ ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారు.తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలను అందించిన వ్యక్తి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు.తెలుగుదేశం పార్టీలోను, ఇచ్చిన మంత్రి పదవికి వన్నె తెచ్చే విధంగా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర నలుమూలల రైతన్నలకు నీరందించిన నేత దేవినేని ఉమామహేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింల ఓట్లు అడిగే అర్హత చంద్రబాబుకు లేదు

### గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డ్ కమిటీ మెంబర్ సయ్యద్ సుభాని



**పెదకాకాని మేజర్ న్యూస్:** ముస్లిం మైనార్టీ ఓట్లు అడిగే అర్హత చంద్రబాబు నాయుడుకు లేదని జిల్లా వక్ఫ్బోర్డు డైరెక్టర్ సయ్యద్ సుభాని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నారా హమారా టిడిపి హమారా కార్యక్రమంలో ముస్లింలు యువకులు వారి సమస్యలు చెబుతుంటే వారిని అడ్డుకొని దేశద్రోహి కేసు పెట్టింది తెలుగుదేశం పార్టీ కాదా? వాళ్ళు నీతులు చెబుతారా ఎందరో ముస్లిమ్స్ మీద కేసులు పెట్టి మైనార్టీలను అనగదొక్కింది తెలుగుదేశం పార్టీ కాదా అని ఆయన ప్రశ్నించారు ఐదు సంవత్సరాల్లో ముస్లింలకు చంద్రబాబు నాయుడు మైనార్టీలకు షుమారు బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు కేటాయిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండు సంవత్సరాలు కరోనా ఉన్న సమయం తో కలిపి ఈ 58 నెలలో షుమారు 22 వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు ఇమామ్ ,మౌజన్ లకు 10,000-5000 రుపాయలు ఇస్తున్న ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు. దుల్హన్ పథకం కింద 1,00,000 ముస్లిం మైనార్టీల ఆడపిల్లల భవిష్యత్తును దూర దృష్టితో ఆలోచించి 10వ తరగతి చదువుకుంటేనే దులహన్ పథకం వర్తిస్తుంది అని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మైనార్టీలందరూ నీరాజనం పలికారన్నారు ఎందుకంటే చదువు మీద ఉన్న శ్రద్ధతో ఆడపిల్లలు చదువుకోవాలి వారి పిల్లలను కూడా చదివించుకోవాలి అనే ఉద్దేశంతో మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి ముస్లిం మైనార్టీల తరఫున ధన్యవాదాలు అని అన్నారు.

## వృద్ధులను ఆప్యాయంగా పలుకరించిన ఎమ్మెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బందలాయిచెరువు, గుడివాక వారిపాలెంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పలువురు వృద్ధులను కలుసుకుని ఆప్యాయంగా పలుకరించారు. నాగాయలంక నుంచి వస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు గుడివాకవారిపాలెం, బందలాయిచెరువు వద్ద రహదారి ప్రక్కనున్న వృద్ధులను చూసి కారు దిగి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. పథకాలు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నీ సక్రమంగా వస్తున్నాయని వృద్ధులు బదులిచ్చారు. కొంత మంది వృద్ధులు ఎమ్మెల్యేతో కరచాలనం చేయగా మరికొంతమంది ఆలింగనం చేసుకున్నారు. ఆయన స్వగ్రామం బందలాయిచెరువు కావడంతో ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పలుకరించడంతో వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు.

# వైసీపీ అరాచకాలకు మే13తో విముక్తి...

## పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర



పొన్నూరు మేజర్ న్యూస్ : వైయస్సార్ పార్టీ అరాచకాలకు తెరపడే రోజు ముందున్నదని మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. పొన్నూరుపట్టణంలోనితెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ధూళిపాళ్ళ మాట్లాడుతూపేదవాడి కష్టాన్ని దోచుకునే దోపిడీ పార్టీ వైసిపి అన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో సహజవనరులను దోపిడీ చేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అరాచకాలకు అడ్డు అదుపు లేదన్నారు.ఈ నియోజకవర్గానికి ఒక దొంగ పోయి మరో గజదొంగ వచ్చాడు.ఒక శాసనసభ్యుడు భార్య భావన్నారాయణ స్వామి గుడి ట్రస్టీ గా వుండాల్సిన అవసరం ఏమిటో చెప్పాల అని ఆయననిలదీశారు.భావనారాయణ స్వామి భూములను దోచుకోవడానికి కిలారి వెంకట రోశయ్య ప్రయత్నిస్తున్నారన్నారు. భవన్ నారాయణ స్వామి దేవస్థానానికి సంబంధించిన 16 ఎకరాల భూములను అక్రమంగా 11 సంవత్సరాలు లీజుకు కిలారి వెంకట రోశయ్య జీవో తెచ్చుకొన్నాడన్నారు. నిష్పక్షపాతంగా వుండాల్సిన ఎన్నికల అధికారులను అధికారపార్టీ నాయకులు బెదిరిస్తున్నారు.ఆర్వో ను మేము డిమాండ్ చేసేది ఒక్కటే. వొత్తిళ్ళ కు తలొగ్గి పనిచేస్తే కంప్లైట్ చేసే అధికారం మాకు వుందన్నారు. ఈప్రభుత్వం పరిపాలించే సమయం అయిపోయిందని, అధికారులు అధికారపార్టీ నాయకులకు అనుగుణంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో ఇబ్బందులు తప్పవన్నారు. ఒక విలేకరిని ఆర్వో మీద నిఘా కోసం వినియోగించడం అంటే అధికార దుర్వినియోగానికి పరాకాష్ట.ప్రభుత్వంలో వున్న వారి ఒత్తిళ్లకు తలొగ్గి ఎన్నికల అధికారులు పని చేస్తున్నారన్నారు.అధికార పార్టీ చేసే కుట్రలను మేము ఎదుర్కొనే సత్తా మాకు వుందని ఆయన పేర్కొన్నారు. పిల్లలకు ఇవ్వాల్సిన సైకిళ్లను ఎవరో కోర్టు ఆక్షన్ లో పాడుకొంటే వాటిమీద రాజకీయం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే ఎవరిమీద అయినా మేము పోరాడుతాము. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ, మండల తెలుగు దేశం పార్టీ నాయకులు పటాన్ అహ్మద్ ఖాన్, పఠాన్ ఫిరోజ్, బండ్లమూడి బాబురావు, టి లక్ష్మీనారాయణ చౌదరి, షేక్ బాజీ సాహెబ్, ఆకుల సాంబశివరావు, మాదాలవెంకటేశ్వరరావు, షేక్ సిలార్ భాష, ఎద్దు సోంబాబు, ఆర్య ప్రసాదు, జనసేన నాయకుడు యన్నం నాయుడు జనసేన-బిజెపి పార్టీల మహిళలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి రామాలయ ప్రతిష్ఠ మహోత్సవం

## పూర్తి రాతి కట్టడంతో నిర్మించిన ప్రశస్త దేవాలయం - పశ్చిమ కృష్ణాలో అరుదైన దేవాలయం









**కంచికచర్ల మార్చి 29 మేజర్ న్యూస్ :** జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ రామ నామంతో స్థానిక రామాలయ ప్రాంగణం మారు మోగింది.గత 4 రోజుల గా శాస్త్రోక్తంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణ మరియు మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమములు విశేషంగా జరిగాయి. గురువారం ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రాజ్యలక్ష్మి దేవి,శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల విగ్రహాల ప్రతిష్ట జీవ ద్వజ,విమాన శిఖర, రాజగోపుర ప్రతిష్ట మహోత్సవం ఉదయం 9 గంటల 41 నిమిషానికి శాస్త్రవేత్తంగా జరిపారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని స్వామివారి కి పూజలు నిర్వహించారు.భక్తులు వేలాదిగా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట సందర్భంగా భారీ అన్న సమారాధన కార్య క్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనే భక్తులకు, ప్రజలకు రాకపోకల అంతరాయం లేకుండా సిఐ చంద్రశేఖర రావు సారథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు జరిగాయి. ఎస్ఐ సుబ్రహ్మణ్యం ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసు వారికి ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# శోభాయ మానంగా శ్రీ సీతారాముల కళ్యాణం






**కంచికచర్ల మార్చి 29 మేజర్ న్యూస్ :** శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి దేవస్థానములో శ్రీ సీతా రామచంద్ర మూర్తుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, కన్నుల పండుగగా జరిగింది. విశేషంగా తరలివచ్చిన భక్త జనుల జై శ్రీరామ్ నినాదాలతో, మంగళకర వాయిద్య ఘోషలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల కళ్యాణం గురువారం రాత్రి వైభవంగా కొనసాగింది. తాళికట్టు శుభముహూర్తాన భక్తుల జయ జయ ద్వానాలు మిన్నంటాయి. ఆగమప్రవర శ్రీమాన్ బృందావనం ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో శ్రీమాన్ ఆగమప్రవర శ్రీ భాష్యం వెంకటరామ శేషభట్టర్ (తారంబాబు) వారి నేతృత్వమున సమర్ధులైన ఋత్విక్ వరేణ్యుల వేదమంత్రోచ్ఛారణలమధ్య స్వామి వారి కళ్యాణ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమికింకా మరో 20 రోజులు గడువున్నప్పటికీ ముందుగానే తమ గ్రామంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం జరగడంతో భక్తులు భక్తి పరంతో పులికించిపోయారు. కంచిచర్లలో రామాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా జరిగిన రాములోరి కళ్యాణంను ప్రజలు భక్తిశ్రద్ధలతో తిలకించారు. నూతన రామాలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా లోక కళ్యాణార్థం స్వామివార్ల శాంతి కళ్యాణం నిర్వహించినట్లు ఆగమప్రవర శ్రీమాన్ బృందావనం ప్రసాదాచార్యులు తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవటంతో విగ్రహ ప్రతిష్టలతో పాటు స్వామివారి శాంతి కళ్యాణం ప్రశాంతంగా ముగిశాయి. రామాలయ అభివృద్ధి కమిటీ, వంశపారంపర్య ధర్మకర్తల తోపాటు భక్తులు ఈ కార్యక్రమాలలో విరివిగా పాల్గొన్నారు.

# రక్తదానం చెయ్యడంలో దేశంలో అవగాహన తక్కువ ఉంది

## హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్



**గన్నవరం, మార్చి 29, మేజర్ న్యూస్ :** రక్తదానం చెయ్యడంలో అభివృద్ధి చెందుతున్న మన భారతదేశంలో ప్రజలకు అవగాహన చాలా తక్కువ ఉందని, రక్తదానం చెయ్యడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. శుక్రవారం విజయవాడ హెచ్.సి.జి కేన్సర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మడుపల్లి విజ యకుమార్‌కి వెంకట్ రక్తదానం చేసారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాం గుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ రక్తదానం చెయ్యడం అంటే స్వయంగా ప్రాణదానం చెయ్యడమే అని ఇప్పటి వరకు 24 వ సార్లు రక్తదానం చెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు. రక్తదానం చెయ్యడం లో ఎన్నో అపో హలు ఉన్నాయని ఇందులో ఎవ్వరూ భయపడవసరం లేదని వెంకట్ అన్నారు. అమెరికా, బ్రిటన్, జర్మనీ, జపాన్ కెనడా వంటి దేశాలతో పోలిస్తే మన భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో రక్తదానం చెయ్యడం లో ప్రజలకు అవగాహన చాలా తక్కువ ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పించవసరం ఎంతీ ఉందని వెంకట్ అన్నారు. రక్తదానం చెయ్యడానికి విద్యార్థులు ముఖ్యంగా యువత ముందుకు రావాలని వెంకట్ పిలుపునిచ్చారు. రక్తదానం ఆరోగ్యం గా ఉన్నవారు ఎవరైనా చెయ్యవచ్చని ఎవరైనా రక్తదానం చెయ్యడానికి ముందుకు వస్తే మా సంస్థ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ లో తమ పేర్లు ను నమోదు చేసుకోవాలని వెంకట్ పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి మానవత్వంతో రక్తదానం ఇవ్వడానికి ఎలాంటి ఆలోచన చెయ్యకుండా ముందుకు రావాలని అలాంటి వారికి సమాజంలో ప్రజలు మన్ననలతో పాటుగా భగ వంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ తెలిపారు.

# ముస్లిం మైనారిటీలకు జగన్ మోహన్ రెడ్డి పెద్ద పీట



**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** స్థానిక మధుర నగర్ నేతాజీ రోడ్ లో శుక్రవారం మస్జిద్ ఏ సిద్ధిఖీ లో జరిగిన ప్రత్యేక నమాజ్ పాల్గొని అనంతరం చాంద్ బాషా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ము స్లిం సోదరులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్య క్షులు, సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్దనలు నిర్వ హించి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని ఉపవాసం చేసిన మైనారిటీ సోదరులకు పళ్ళు తినిపించారు. ఈ సం దర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ నాడు రాజ శేఖరరెడ్డి తన హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనుడని, నేడు అదే బాటలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నడుస్తూ ముస్లింలకు అన్నీ రంగాలలో పెద్ద పీట వేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ అ భ్యర్థులపై అల్లా ఆశీస్సులు ఉండాలని కోరారు. రాష్టం లో ముస్లిం మైనారిటీలకు జగన్ మోహన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా, స్థానిక కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, ఎస్ డి బాబు, మస్జీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గుడ్ ఫ్రైడే సిలువ యాత్రలో పాల్గొన్న వెలంపల్లి

గుడ్ ఫ్రైడే సందర్భంగా సెంట్రల్ నియోజక వర్గం లో పలు చర్చిల నందు నిర్వహించిన సిలువ యాత్ర ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు సెంట్రల్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ మానవాళి కోసం జీసస్ చేసిన త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని కొనియా డారు. ఇతరులపై ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, సహనం,త్యాగం, ఇవన్నీ తన జీవి తం ద్వారా ఆయన మానవాళికి ఇచ్చిన సందేశాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, అవుతూ శ్రీనివాస్ రెడ్డి, యర్రగోర్ల శ్రీరాములు, ఇస్మాయిలు, కొక్కిలగడ్డ నాని, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మఠం శివాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం



జగ్గయ్యపేట టౌన్, మేజర్ న్యూస్: కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠమ్ జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి ఆదేశానుసారము శ్రీ కాంచీ కామకోటి సర్వజ్ఞ పీఠ ఆస్థాన సిద్ధాన్తి బ్రహ్మశ్రీ లక్కావఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి వారి ఆగమ, వైదిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ గెంటేల వెంకటరమణ వారి ఆశీస్సులతో.. ది 30-3-2024 ఉదయం 9:35 నిమిషాలకు పాలేటి ఒడ్డున వేంచేసి ఉన్న అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (మఠం శివాలయం) పునర్నిర్మాణ పంచ శిలేష్టికా న్యాస పూర్వకముగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాల నేపథ్యంలో జరిగే ర్యాలీ శనివారం నిర్వహించ బడుతుందని, మంగళగిరి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ పి తిమోతి తెలిపారు,ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ బోర్డు సభ్యులు ఆర్.వై.దాస్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, ప్రేమ సాత్వికాన్ని నేర్పిన క్రీస్తు బోధనలు ఆచరణీయమని తెలిపారు,కార్యవర్గ సభ్యులు ఏ.వి.ఎస్ మని, కేకే రవికుమార్ యన్.విజయరాజు, జాన్ లూయిస్, కోలా డానియల్, మహేష్ సాల్మన్ విజయ్ కుమారి, రేఖామణి, రిబ్కా తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వానికి ప్రతీక రంజాన్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : క్రమశిక్షణ, దాతృత్వానికి రంజాన్ ప్రతీక అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. విద్యానగర్‌లోని సుభాన్ మసీదు, హౌసింగ్ బోర్డు కాలనీలోని మసీదులను మంత్రి విడదల రజిని శుక్రవారం సందర్శించారు. రంజాన్ ఉపవాస దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగ రంజాన్ అని తెలిపారు. ఒక నెల మొత్తం ఎంతో పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేయడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. ధార్మిక చింతనను ప్రజలకు రంజాన్ పవిత్ర రోజులు బోధిస్తాయని తెలిపారు. ముస్లిం మత గ్రంథం ఖురాన్ కూడా ఈ మాసంలోనే పుట్టిందని చెప్పారు. ఈ సందర్భంగా స్థానికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా మసీదుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల. ను ఘన ంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల లువేసి నివా ళులర్పించారు .అదేవిధంగా రైలు పేటలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో 67వ రోజు కొనసాగు తున్న అన్న క్యాంటీన్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు .అనంత రం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు ఉయ్యూరు శ్రీనివాసరావు సహకారంతో ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన వంటకాలను నిరుపేదలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్య దర్శి గూడూరు వెంకటరావు, పార్టీ నాయకులు గద్దే వాసు, యే మినేని కోటేశ్వరరావు, నక్క చిరంజీవి నూక తోట రవి, షేక్ బాషా, జంపాల నరేం ద్ర, కాకా బాబు, నిమ్మగడ్డ నాని ,కరీముల్లా హనుమంతరావు, వెంకటర త్నం, ప్రవీణ, హర్ష బాణావత్ ఉమా దేవి, కేసం నేని వాసు బాబు పరమ య్య. పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



మంగళగిరి టౌన్,మేజర్ న్యూస్ : పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి తెదేపా కట్టుబడి ఉందని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు. టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లను శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి మండల అధ్యక్షులు తోట పార్థ సారథి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలిత టీడీపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరి ంచి ఎన్టీఆర్ విగ్రహానికు పూలమా లలు వేసి నివాళు లర్పించారు. స్వీట్ పంపిణీ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భం గా నందం అబద్దయ్య మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో నాడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం సామాన్య ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చిందన్నారు. రాజకీయమంటే కేవలం ఒక వర్గం సొంతమని భావించే రోజుల్లో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దలకు చాటి చెప్పారన్నారు. దేశంలోనే మొట్టమొదటిగా పరిపాలన సౌలభ్యం కోసం పరిపాలన వికేంద్రీకరణ చేపట్టిన మహానుభావుడు ఎన్టీఆర్ అని, గ్రామపంచాయితీల ఏర్పాటుతో పాటుగా ప్రతి ఒక్కరికి ఆకలి తీర్చే విధంగా రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో తెలుగుదేశం బీదవాడి పార్టీగా అవతరించిందని తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ల నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతున్నదని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి టీడీపీ కార్యకర్త కొనసాగించాలని, వచ్చే ఎన్నికలలో టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గతించిన వారిని స్మరించుకోవడం గొప్ప వరం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గతించిన వారిని స్మరించుకోవడాన్ని క్రీస్తు మానవాళికి ఇచ్చిన గొప్ప వరంగా భావించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా గుంటూరులోని సమాధుల తోట వద్దకు శుక్రవారం రజిని వచ్చారు. అక్కడే ఆధునిక తెలుగు కవిగా కీర్తి గడించిన గుర్రం జాషువా సమాధి వద్దకు చేరుకుని పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భం గా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కుటుం బంలో మరణించినవారిని స్మరించుకుకునే గొప్ప సందర్భాన్ని దేవుడు మనకు ఇచ్చాడని తెలిపారు. గుడ్‌ఫ్రైడే రోజు వేలాదిగా ప్రజలు సమాధుల వద్దకు తరలివచ్చి వారి కుటుంబసభ్యులను స్మరిం చుకోవడం, నివాళులు అర్పించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. కేవలం సామాజిక ప్రయోజా నాన్ని మాత్రమే ఆశించి గొప్ప గొప్ప రచనలు చేసి, తెలుగువాడి ఖ్యాతిని ఖండాంతారాలకు వ్యాపింప జేసిన గుర్రం జాషువాను ఈ రోజు స్మరించు కోవడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా నని మంత్రి పేర్కొన్నారు. జాషువా తన చిన్నత నంలో కేవలం సామాజిక కారణంతో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరగబడ్డ తెలుగు బిడ్డ జాషువా అని కొనియాడా రు. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన వీరుడు జాషువా అని చెప్పారు. జీవితంలో ఎవరైనా సరే ఎదురుదెబ్బలకు కుంగిపోకుండా ముందుకుసాగితే విజయం సాధించొ చ్చని పేర్కొ న్నారు. శాంతికి ప్రతిరూ పం క్రీస్తుః ఎమ్మెల్యే కిలారి రోశయ్య శాంతికి ప్రతిరూపం ఏసుక్రీస్తు అని ఎమ్మెల్యే కిలారి రోశయ్య తెలిపారు. తమ కుటుంబంలో చనిపోయినవారిని స్మరించుకునేందుకు కుటుంబసభ్యుల సమాధుల వద్దకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి నివాళు లర్పించడం గుడ్ ఫ్రైడే గొప్ప తనాన్ని తెలియజేస్తోం దన్నారు. మంచి చేసేవారికి దేవుడు ఎప్పుడు అండగా ఉంటారని పేర్కొ న్నారు. సమాజ హితం కోరేవారి వెంటే తాను ఉంటానని బైబిల్‌లో ప్రభువు చెప్పారని తెలిపారు. జాషువా లాంటి గొప్ప వ్యక్తికి గుడ్‌ఫ్రైడే రోజు నివాళి అర్పించడం తనకు గర్వకారణమని చెప్పా రు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




తాడికొండ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన తాడికొండలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అమరావతి రాజధాని రైతుల దీక్ష శిబిరం వద్ద గురువారం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నేతలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పతాకాన్ని ఎగు రవేసి కార్యకర్తలకు శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవం పరిరక్షణకు స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరిచి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అమరావతి రైతులు, రైతు కూలీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా 42వ పార్టీ ఆవిర్భ దినోత్సవ వేడుకలు



రెంటచింతల మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రెంటచింతల

లోని స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చపారపు అభిరెడ్డి , మాజీ ఉపాధ్యక్షులు గొంటు సుమంత్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండే శివయ్య ,పార్టీ జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42సంవత్సరాల క్రితం బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు పార్టీకి అంకురార్పణ చేసారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ నేటికీ బడుగు, బలహీన వర్గాల మదిలో చెరగని ముద్ర వేసిందన్నారు. పేదవాడు అర్ధాకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు. సగం ధరకే జనతా వస్త్రాలు, అందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం, తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోడపాటి రామకృష్ణ, సన్నెగంటి సిద్దయ్య, తుమ్మ జోజిరెడ్డి, చేరెడ్డి కృష్ణారెడ్డి, మారసు శీను, షేక్ బుజ్జి, బాపనపల్లి రాఘవేంద్ర, బాపనపల్లి శీను, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మర్రి రాజ్ కుమార్, బోయిన మల్లయ్య, మొలి రాజారెడ్డి, మామిడి రవి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# పవన్ కల్యాణ్ ప్రజా పోరాట యోధుడు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జనసేన పార్టీ అధినేత ప్రజా పోరాట యోధుడని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. పార్వతీ పురంలోని జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళహరి ఇంట్లో జనసైనికులతో ఆమె మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనపై జనసైనికుల పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. టీడీపీ జనసేన బీజేపీ ల ఉమ్మడి పొత్తు అధికారం కోసం కాదన్నారు. ఐదేళ్లుగా వైసీపీ చేతిలో చిక్కి శల్యమవుతున్న రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్,మోదీలు ఒక్కతాటిపైకి వచ్చారన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనతో రాష్ట్రంలో బాధలు పడని కుటుంబం లేదన్నారు. చెడు జరగని గడప లేదం టూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఒక్కటై ఈ రాష్ట్రం నుంచి వైసీపీని తరిమికొట్టినప్పుడే భావితరాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నా రు. ఆళ్ళ హరి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో పెల్లుబికుతున్న అసంతృప్తి జ్వాలలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. సంక్షేమం ముసుగులో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన వైసీపీకి ఘోరీ కట్టేందుకు ప్రజలు సంసిద్ధులై ఉన్నారని ఆళ్ళ హరి అన్నారు. అనంతరం గల్లా మాధవిని రెల్లి యువత నాయకులు సోమి ఉదయ్ కుమార్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ బీసీ నాయకులు గద్దం రోశయ్యలు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. షేక్ నాజర్ ,నందూరి స్వామి, స్టూడియో బాలాజీ, గొట్టిపాటి రమేష్ ,గల్లా జానకి రామ్, ఏసుబాబు, టీడీపీ యస్సి సెల్ నాయకుడు బాషా, పగిడిపోగు రమేష్, శెట్టి శ్రీను ,తాడికొండ శ్రీను, సలాం, బబ్లూ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 వరకే వడ్డీ రాయితీ గడువు



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి కల్పించిన వడ్డీ రాయితీ గడువు ఈ నెలాఖరు వరకే

ఉందని, పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ జమ అవుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ప్రకటించిందని, నగర పజలు ఈ నెలాఖరులోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు పూర్తిగా చెల్లించి వడ్డీ రాయితిని పొందాలని తెలిపారు. నెలాఖరు వరకు వేచి చూడకుండా ముందుగానే పన్ను చెల్లించాలని, నెలాఖరులో సర్వర్ లో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ యధావిధిగా జమ అవుతుందని, బకాయిదార్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్దం చేశామని తెలిపారు. పన్ను చెల్లింపుదార్లకు వీలుగా సెలవు రోజుల్లో కూడా జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లోని క్యాష్ కౌంటర్లు ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తాయన్నారు. కావున నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణకు సత్కారం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై రామరాజు ఫౌండేషన్, యువకళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో సారిపల్లి కొండల రావు సారథ్యంలో శుక్రవారం ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణకు సత్కార సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు యువకళావాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర శాసనసభ పూర్వ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, మిర్చియార్డు పూర్వ అధ్యక్షుడు మన్నవ సుబ్బారావు, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమి అధ్యక్షుడు దోగిపర్తి శంకరరావు, ఆలయ కమిటి అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, రామరాజు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, జి. మల్లికార్జునరావు, డి. తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొని గుమ్మడి గోపాలకృష్ణను ఘనంగా సత్కరిం చారు. సభలో గుమ్మడి గోపాలకృష్ణ వివిధ పౌరాణిక నాటకాలలోని పద్యాలను రాగయుక్తంగా ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## సమావేశాలు, ర్యాలీలకు ఎన్నికల సంఘం అనుమతి తప్పనిసరి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు విధిగా పాటించాలని, సమావేశాలకు, ర్యాలీలకు రిటర్నింగ్ అధికారి నుండి అనుమతులు పొందాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటికే ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టీ, వివిఎస్టీ లు విస్తృతంగా పర్యటిస్తున్నాయని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ %ద% ఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామని, రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ సహకరించాలని కోరారు. ఇప్పటికే 24 గంటలు అందుబాటులో ఉండేలా 3 మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, షిఫ్ట్ కి 3 బృందాలుగా ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెస్, వీడియో సర్వెన్స్ టీంలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి బృందంలో గెజిటెడ్ ఉద్యోగి పర్యవేక్షణలో పోలీసులు, వీడియోగ్రాఫర్లు ఉంటారన్నారు. ఆయా బృందాల విధులను పర్యవేక్షణ, రిపోర్టింగ్ కోసం జిఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా సీనియర్ అధికారులను నియమించామన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నిర్దేశిత అనుమతి లేకుండా తరలిస్తున్న ఎన్నికల ప్రచార సామాగ్రిని సీజ్ చేసి ఎఫ్ఐఆర్ బుక్ చేశామని, రాజకీయ పార్టీల ప్రకటనలు ఉన్న బైక్, విద్యా సంస్థ బస్ ల యజమానులపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే గురువారం నాటికి వివరాలు చూపని రూ.7,62,850 నగదు కూడా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు లేదా అభ్యర్థులు తప్పని సరిగా ప్రచార వాహనాలు, ర్యాలీలు, సామాగ్రి, సభలకు సువిధ యాప్ ద్వారా 48 గంటల ముందు దరఖాస్తు చేసుకుంటే తగిన అనుమతులను మంజూరు చేస్తున్నామన్నారు. అనుమతులు లేకుండా ప్రచారాలు చేస్తే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు.

## "సెప్సిస్ కారక సూక్ష్మజీవుల్ని గుర్తించితే చికిత్స సులభమవుతుంది"



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రాణం తక ఆరోగ్య సమస్యలలో సెప్సిస్ ఒకటని, సెప్సిస్ కారక సూక్ష్మక్రిములను గుర్తించితే చికిత్స చాలా సులభం అవుతుందని ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో, జి ఎం ఏ హాల్లో నిర్వహించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు .సభకు ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు .డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఊపిరితుల వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మజీవులే ఎక్కువగా సెప్సిస్ కు కారణమవుతున్నాయన్నారు. సెప్సిస్ కారక సూక్ష్మజీవులను గుర్తించేందుకు నేడు అనేక రకాల పరీక్షలు లభ్యమవుతున్నాయి అన్నారు. వాటిలో కల్చర్ తో పాటు పి.సి.ఆర్ పరీక్ష కీలకపాత్ర పోషిస్తుందన్నారు. తొలిదశలోనే సెప్సిస్ కారక సూక్ష్మక్రిములు గుర్తించితే ప్రాణాపాయం నుండి రోగిని రక్షించవచ్చునన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నరేన్ రావెల, సెప్సి స్ చికిత్సకు ఏ యాంటీబయా టిక్స్ మంచివి? అనే అంశంపై మాట్లాడుతూ సెప్సిస్ కారక సూక్ష్మజీవులను గుర్తించకముందు యాంటీబయాటిక్స్, గుర్తించిన తర్వాత యాంటీబయాటిక్స్ ఎంచుకోవడంలో జాగ్రత్త వహించాలన్నారు. యాంటీబయాటిక్స్ ఇవ్వకముందే కల్చర్ ,పి.సి.ఆర్ పరీక్షలకు శాంపిల్స్ సేకరించాలన్నారు . సమావేశంలో పాల్గొన్న ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ కె.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూఒకే రకమైన యాంటీబయాటిక్స్ అందరికీ ఒకే విధంగా పనిచేయమన్నారు .వ్యక్తి శరీరం తత్వాన్ని బట్టి, ఇంతకుముందు వాడిన యాంటీబయాటిక్స్ తదితర అంశాలపై యాంటీబయాటిక్స్ పనితీరు ఆధారపడుతుందన్నారు. సమావేశంలో ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ వెలగా మహేష్ ,సంయుక్త కార్యదర్శి డాక్టర్ బాలనేని సాయికృష్ణ, సీనియర్ వైద్యులు డాక్టర్ జి. బాబురావు, డాక్టర్ జి వేణుగోపాల్ ,డాక్టర్ మద్దినేని జగదీష్ కుమార్ ,ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎలెక్ట్ డాక్టర్ జి నందకిషోర్ ,అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో గంజాయికి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ - నారా భువనేశ్వరి



చల్లపల్లి. ఘంటసాల మేజర్ న్యూస్ : వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ గంజాయి, భూ కబ్జాల, కల్తీ మద్యం, శాండ్ మాఫియాకు కేంద్రంగా మారిందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామానికి శుక్రవారం ఆమె విచ్చేశారు. చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చేశారని సామాజిక మాధ్యమాల్లో తెలుసుకున్న తాడేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కొడాలి సుధాకరరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి సుధాకరరావు చిత్రపటం వద్ద పుష్పాలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విభజన ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నాయుడు రోజుకు 21 గంటలు కష్టపడ్డారన్నా రు. ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేసేందుకు రాజధానిగా అమరావ తిని, పోలవరం ప్రాజెక్టు తీసుకురా గా, అవి నేటి వైసీపీ ప్రభుత్వ పాలనలో నిలిచిపోయా యన్నారు. రాజధాని లేని రాష్ట్రం భారతదేశంలో ఎక్కడైనా ఉందా? అని, ప్రజలం దరూ ఒక్కసారి ఆలోచించా లన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజాప్రభుత్వం రావాల న్నారు. ఏపీకి ప్రజల నాయకుడు కావాలి గానీ, రాక్షసులు కాదన్నారు. మే 13వ తేదీన ఏపీలో జరిగే కురుక్షేత్రానికి సిద్ధంగా ఉండాలని, ప్రతీ ఒక్కరూ ఆలో చించి ఓటు వేయాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాల న్నారు. ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను తరిమికొ ట్టాలన్నారు. రాక్షస పాలనను తరిమికొ ట్టేందుకు మీరంతా సైయ్యా అని పిలుపు నివ్వగా, ప్రజలల్లో నుంచి సై సై అంటూ సమాధానమి చ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పధకాల గురించి వివరించారు. తాడేపల్లి గ్రామానికి నారా భువనే శ్వరి వస్తుందన్న సమాచారంతో టీడీపీ నేతలు కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి భువనేశ్వరికి డప్పువాయిద్యాల నడుమ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారా య ణరావు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్ర సాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ జిల్లా ఉపాధ్య క్షులు మండలి వెంకట్రామ్, టీడీపీ నాయకులు తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, యార్లగడ్డ వీరభద్రరావు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, కొడాలి లక్ష్మణరావు, అయినపూడి భానుప్రకాష్, వేమూరి సాయి వెంకటరమణ, సూరపనేని శివరామప్రసా ద్, బండి పరాత్పరరావు, దిరిశం వెంకట్రావు, దండమూడి శివనాగేశ్వరరావు, గుత్తికొండ వరప్ర సాద్, పరిశె చలపతి, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), బొబ్బా గోవర్ధన్, అంబటి వెంకటేశ్వరరావు, కుం పటి సుబ్బారావు, మోపిదేవి జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మాజీ జడ్పీటీసీ సభ్యులు తుమ్మల వరలక్ష్మి, కొల్లూరి వెంకటేశ్వ రరావు, చల్లపల్లి, మోపిదేవి, కోడూరు, అవనిగడ్డ మండలాల అధ్యక్షులు మోర్ల రాంబాబు, నడకు దుటి జనార్ధనరావు, బండే శ్రీనివాసరావు, యాసం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేయడం మీ హక్కు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రతి ఎన్నికల్లో అపార్ట్మెంట్ వాసుల ఓట్లే కీలకమని, ఆ ఓటు హక్కును ఓటర్లు ఉపయోగించుకోకపోతే, ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి బదులు ప్రజా కంఠక ప్రభుత్వం వచ్చే ప్రమాదం ఉందని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పెద పలకలూరులోని తురకపాలెం వెళ్లే రోడ్ లో గల సత్య, ఆదిత్రి అపార్ట్మెంట్ల వాసులతో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ 2019లో చాలామంది ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకోలేకపోయారని, ఫలితంగా ఒక అరాచక పాలనను 5 ఏళ్లుగా ప్రజలు భరించాల్సి వచ్చిందని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో వచ్చిన మూడు యూనివర్సిటీలు మాత్రమే కనపడుతున్నాయని, కానీ ఆయన ప్రోద్భలంతో రావాల్సిన దాదాపు 40 కి పైగా వ్యవస్థలు, సంస్థలను జగన్ ఆపేసిన విషయం చాలామందికి తెలియదని ఆయన గుర్తు చేశారు. వైసీపీది కేవలం ఓట్ల రాజకీయమని, అపార్ట్మెంట్ల నుంచి దాదాపుగా ఓట్లు వేయడానికి రారనే నిర్ణయంతో జగన్ ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా మరో వర్గాన్ని రెడీ చేసుకుని పెట్టుకున్నారని ఆయన తెలిపారు. చాలామంది తమ జీవితాంతం పొదుపు చేసిన సొమ్ముతో చిన్నచిన్న స్థలాలు కొనుగోలు చేసుకున్నారని, కొందరు వైసీపీ నాయకులు ఆ స్థలాలను కూడా కబ్జా చేశారని అన్నారు. ఇలా చిన్నాభిన్నమైన జీవితాలు మొదలు ప్రతి ఒక్కరి భవిష్యత్తును రూపుమాపే దిశగా జగన్ ప్రభుత్వం అడుగులు వేసిందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమను దీవించాలని, ప్రజలందరికీ తాము సేవ చేసుకుంటామని పెమ్మసాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రాక్షస పాలన పోయి, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి అని కోరారు. నిత్యావసర సరుకులు ధరలు జగన్ 300 శాతం పెంచారని, రకరకాల పన్నులు పెంచుకుంటూ వెళ్లారే తప్ప రోడ్లు, డ్రైన్లు, కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారన్నారు. ఏ ఓటర్ ఓటు హక్కు ఏ పోలింగ్ బూత్ లో ఉన్నది ముందుగానే తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కచ్చితంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా 85 ఏళ్ల వయసు దాటిన వృద్ధులు ఉంటే వాళ్ళు తమ ఓటును పోస్టల్ ద్వారా ఉపయోగించుకోవచ్చని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఉదయం 9-10 గంటలలోపే తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, ఎట్టి పరిస్థితిలో మధ్యాహ్నం దాకా వేచి చూడవద్దని ఆయన ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడమే పాలనగా సాగింది అన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకోను తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాకినేని పెద్దరత్తయ్య గారు, టిడిపి నాయకులు దుగ్గిరాల సీతారామయ్య గారు, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు గారు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయం అంటే ప్రజలకు సేవ చేయడమని ఎన్టీఆర్ నిరూపించారు : చంద్రబాబు



గుంటూరు, మేజర్ న్యూస్ : రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదు.. ప్రజలకు సేవచేయడమని ఎన్టీఆర్ నిరూపించారని తెదేపా అధినేత చంద్రబాబు కొనియాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కార్యకర్తలు, నేతలకు ఎక్స్(ట్విటర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా పులే వంటి మహనీయుల స్ఫూర్తితో 1982లో ఇదే రోజున ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో పార్టీ, ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తెదేపా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇక ముందూ ఇదే అంకితభావంతో బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తామని చంద్రబాబు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిందే తెలుగుదేశమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా అని పేర్కొన్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు.

# సాంకేతిక కారణాల వలన ఈవిఎంల తరలింపు వాయిదా

గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎన్నికల సంఘం గుంటూరు నగరపాలక సంస్థకు కేటాయించిన ఈవిఎంలను బాపట్ల జిల్లా నుండి గుంటూరు నగరపాలక సంస్థకు శనివారం అందించే ప్రక్రియ సాంకేతిక కారణాల వలన వాయిదా పడిందని, తరలింపు తేదీ ఖరారు ఐన వెంటనే ముందుగా తెలియ చేస్తామని తెలియచేస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చల్లపల్లిలో శిలువ మోస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు



చల్లపల్లి మేజర్ న్యూస్ : గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం)ను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చల్లపల్లి మండలం సాలిపేట ఆర్సీఎం ఫాదర్ రెవ ఎం. జోసెఫ్ ఆధ్వర్యంలో దివిసీమలోని 12 గ్రామాల విశ్వాసులు చల్లపల్లి ప్రధాన సెంటరు నుంచి సాలిపేట చర్చి వరకు శిలువ మార్గాన్ని నిర్వహించారు. ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ప్రత్యేక ప్రార్థనలతో శిలువ మార్గాన్ని అనుసరించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు శిలువ మార్గంలో పాల్గొని శిలువను మోశారు. బడుగు మరియమ్మ, బర్నాడ్ రాజుల ఆధ్వర్యంలో శీతల పానీయాలు అందచేశారు. చర్చిలో ఫాదర్ జోసెఫ్ ఆధ్వర్యంలో క్రీస్తు శాంతి సందేశాలు అందించగా, మరియదళ సభ్యులు ప్రార్థనా గీతాలు ఆలపించారు.

# 2న సంగీత విద్వాంసులు నూర్బాషా సిద్దయ్యకు సత్కారం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై కాళహస్తి కళావాహిని ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న ప్రముఖ హార్మోనిస్టు నూర్బాషా సిద్దయ్యను కాళహస్తి కళావాహిని పురస్కారంతో సత్కరించనున్నట్లు నిర్వాహకులు పొతకమూరి తారక బ్రహ్మాచార్యులు తెలిపారు. సభానంతరం నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్ వారిచే శ్రీ మహిషాసురమర్దని పౌరాణిక నటకము ప్రదర్శన ఉంటుందన్నారు.

# అవమానాల నుంచి పుట్టిన గళమే జాషువా
# పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు, మేజర్ న్యూస్ : ఎన్నో అవమానాలను, అవహేళనలను దిగమింగుకొని జాషువా తన గళాన్ని కవితల రూపంలో ప్రపంచానికి చాటి చెప్పారని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా గుంటూరులోని స్థానిక ఆనందపురంలో గల క్రైస్తవ సమాధులలోని ప్రముఖ కవి, కీర్తిశేషులు గుర్రం జాషువా సమాధి వద్దకు వెళ్లిన డాక్టర్ పెమ్మసాని పూలమాలలు వేసి జాషువాకు శుక్రవారం నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో నేటికీ కొందరు దళితులు అవమానాల పాలవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం మీదే అందరూ ఆధారపడకుండా ప్రతి ఒక్కరు తమ సొంత కాళ్లపై నిలబడ్డరోజే సామాజికంగా ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకోగలరని, తద్వారా నలుగురిని శాసించే స్థాయికి చేరుకోగలరని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పెమ్మసాని తోపాటు పత్తికొండ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మ్యాని, పలువురు క్రైస్తవ సోదరులు కూడా పాల్గొన్నారు.